RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 16 ఆగస్ట్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:65

## ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 15 ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం,కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందన్నఅని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వానికి గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడిస్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్నరు స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు.

1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదులతోనే నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు.

ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం అని అన్నారు

పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు.రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు : గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ్డామని అన్నారు. విత్తనాలు వేసేనాటికే రైతుల ఖాతాల్లో రైతుభరోసా ఇచ్చామని, పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశామని తెలిపారు. రైతు పండించిన చివరిగింజ వరకు ధాన్యం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నరు ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారని తెలిపారు.కాళేశ్వరం నుంచి నీరు రాకపోయినా : కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించామని సగర్వంగా చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, కోయిల్‌సాగర్‌తో వరి పండిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు వారికి సొంతింటి కలను దూరం చేసిందని సీఎం దుయ్యబట్టారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు.

బీసీ బిల్లులు ఆమోదించండి : సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్‌ఏలోనే ఉందని, సామాజిక కుల, ఆర్థిక, రాజకీయ, విద్య సర్వేను ఒక యజ్ఞంలా చేశామని తెలిపారు. సామాజిక సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేశామని, మార్చి 2న బిల్లులు తెచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లక్ష కోట్లు వృథా చేశారు : గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న రేవంత్? రెడ్డి, మన వాటా సాధించే వరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరి నీళ్ల గురించి ఆలోచిస్తామని, నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసిందని దుయ్యబట్టారు. రూ.లక్ష కోట్లు వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవటం అనేది జరగదని తేల్చి చెప్పారు.

## జిఎస్టి విధానంలో కొత్త తరం సంస్కరణలు

### స్వాతంత్ర్య దినోత్సవ వేళ దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభవార్త



న్యూఢిల్లీ ఆగష్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవ వేళ దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభవార్త చెప్పారు. ఈసారి దీపావళి రెండింతల ఆనందాన్ని తీసుకురాబోతున్నది అంటూ.. వస్తు,సేవల పన్ను (%+ూ%) విధానంలో కొత్త తరం సంస్కరణలను తీసుకువస్తున్నామని వెల్లడించారు. సామాన్యులపై భారం తగ్గించేలా పన్నుల్లో భారీగా కోత పెట్టనున్నామని, ఈసారి దీపావళి కానుకగా ఇవ్వబోతున్నామని ఎర్రకోట వేదికగా ప్రకటించారు. 'వెలుగుల పండుగ వచ్చేలోగా రాష్ట్రాలతో చర్చించి జీఎస్టీలో కీలకమైన మార్పులు, చేర్పులు చేస్తాం. సామాన్యులపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గించి, భారీ ఉపశమనాన్ని కలిగించేలా తమ సంస్కరణలు ఉంటాయి. వీటివల్ల చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు, ఎంఎస్ఎంఈలకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. జీఎస్టీ సంస్కరణల తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుంది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది.ప్రతి కుటుంబానికి ఉపశమనం కలిగించేలా నిత్యావసర వస్తువులపై విధించే పన్నును తగ్గిస్తున్నాం. వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించమే లక్ష్యంగా జీఎస్టీ స్లాబులను మార్పుచేస్తున్నాం. ఈ దీపావళి నాటికి సామాన్యుల జీవితాన్ని మరింత సులభతరం చేసేలా, సరళీకృత జీఎస్టీ విధానాన్ని మీరు చూస్తారు. హైపవర్ కమిటీ ఏర్పాటు చేసి జీఎస్టీ సంస్కర్ణలు జరిపి ఈ దీపావళికి బహుమతిగా ఇస్తాం. సంస్కరణల విషయంలో ప్రతిఒక్కరు మాకు మద్దతు పలకాలి.అన్ని రంగాల్లోనూ సంస్కరణలు తెస్తున్నాం, ఈవిషయంలో వెనకడుగు వేసేది లేదు. ఏ నిర్ణయం తీసుకున్నా దేశ హితం కోసమే. విధాన, నిర్మాణాత్మక, ఆర్థిక సంస్కరణల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. మార్పు అవసరమైన ప్రతిచోటా సంస్కరణలకు భారత్ సిద్ధంగా ఉంది. నగదు బదిలీ పథకం సామాన్య పేదలకు వరంగా మారింది. 25 కోట్ల మంది పేదలను దిగువ మధ్యతరగతి స్థాయికి తీసుకొచ్చింది. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి సంయుక్త బలం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నది. నైపుణ్యాభివృద్ధితో భారత యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేస్తున్నది. ఎంతోమంది త్యాగధనుల వల్ల మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఇప్పుడు మనం స్వయం సమృద్ధిని సాధించాలి. స్వయం సమృద్ధి అనే పదాన్ని మన నరనరాల్లో జీర్ణించుకోవాలి. స్వదేశీ అనే పదం బలహీనత కాదు, అది మన బలంగా చాటిచెప్పాలి. నాణ్యత విషయంలో రాజీపడొద్దని వ్యాపారులను అర్థిస్తున్నా. నాణ్యత అనేది మన దేశ బ్రాండ్ కావాలి' అని మోదీ అన్నారు.

## మర్వాడీ గో బ్యాక్....

### హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర

#### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....



వార్తా 3 లో

## గాంధీ భవన్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.



నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిది

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ

తెలంగాణ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు

త్యాగాలు, జైళ్లు, ప్రాణత్యాగాలు ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటం చేశారు.

సాహసోపేతమైన సాహసాలతో స్వాతంత్ర్యం వచ్చింది.

దేశంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే స్వాతంత్ర్యం లేదు.

గాంధీ జీ నేతృత్వంలో నెహ్రూ 9 ఏళ్లు జైలు జీవితం గడిపారు.

వారి త్యాగాలు గుర్తు చేసుకోవాలి.

బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తిన వారు బీజేపీ నాయకులు.

స్వాతంత్ర్యం వద్దు అని అన్న వాళ్ళు బీజేపీ వాళ్ళు.

అధికారమే పరమావధిగా.. కుర్చీ కోసం విచ్చినకారణమైన విధంగా పాలిస్తున్నారు.

పెద్దల కోసం.. పేదల నడ్డి విరుస్తున్నారు.

డీజిల్ పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.

పెత్తందారుల కోసం పాలన చేస్తున్నారు.

గాడ్సే వారసులు చేయకూడని విధంగా నేడు చేస్తున్నారు.

విపరీతంగా ఓట్ల దొంగ తనం జరిగిందని రాహుల్ గాంధీ నిరూపించారు.

బీజేపీ కి వ్యతిరేకంగా ఉన్న ఓట్ల ను తొలగించారు.

సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసింది.

మహారాష్ట్రలో పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన మనం.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామో అర్థం చేసుకోవాలి.

ఒక సింగల్ బెడ్ రూమ్ ఇంట్లో 45 ఓట్లు ఎలా ఉంటాయి.

రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు.

భారత్ జోడో యాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

జనాభా వాటా ప్రకారం రిజర్వేషన్ దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.

కుల గణన చేసి బీసీ బిల్లు తీసుకురావడం తో సీఎం రేవంత్ రెడ్డి చిత్త శుద్ధి నిరూపించుకున్నారు.

సన్న బియ్యం చరిత్రాత్మకం.

డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో పదేళ్లు కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నాం.. ప్రజల కళ్లలో ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన అర్థం అవుతుంది.

అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది.

ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం,పార్టీ ముందుకు వెళ్తుంది.

బీద ప్రజల శ్రేయస్సు కోసం సంక్షేమం అందుతుంది.

ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ ను తీర్చి దిద్దటమే కాంగ్రెస్ లక్ష్యం.

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో జాతీయ జెండా ఎగురవేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పాల్గొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ హనుమంతరావు, పీసీసీ సలహా కమిటీ సభ్యులు కుసుమ కుమార్, సేవదళ్ చైర్మన్ జితేందర్ కార్పొరేషన్ చైర్మన్ లు, నాయకులు.

## ప్రజలు కోరుకుంటే సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చారు జగ్గారెడ్డి




నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:బీజేపీ నేతలు ..సోనియా గాంధీ..రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారు

లేనివి ఉన్నట్టు మాట్లాడటం.. గాంధీ కుటుంబం పై బురదజల్లడం పనిగా పెట్టుకుంది

దేశ ప్రజల భద్రతతో కూడిన పాలన రాహుల్ గాంధీ కుటుంబం ది

త్యాగాల చరిత్రే లేని బీజేపీ.. త్యాగాల కుటుంబం పై నిందలు వేస్తుంది

బాధాకరమైన అంశం

స్వతంత్ర ఉద్యమాలలో బీజేపీ నేతల పాత్రనే లేదు

మోదీ..అమిత్ షా వాళ్ళ తల్లిదండ్రులను అడిగితే గాంధీ కుటుంబం గొప్పతనం చెప్తారు

ధర్మం గురించి మాట్లాడే బీజేపీ నేతలు.. వారసత్వం ఎట్లా ఉంటుందో తెలియదా..?

భర్త ఏ కులం ఐతే భార్య ది అదే కులం అవుతుంది అనే తెలివి కూడా లేదా..?

ఏం మనుషులయ్యా మీరు

రాహుల్ గాంధీ కుటుంబం.. కాశ్మీర్ బ్రాహ్మణ కుటుంబం

బీజేపీ నేతలు మూర్ఖులు

రాహుల్ గాంధీ కుటుంబం..బ్రాహ్మణ కుటుంబం

సోనియా గాంధీ నీ దేశ ప్రజలు కూడా ఒప్పుకున్నారు.. ఈ దేశ మహిళలనే అని

ఈ దేశ సంప్రదాయాలకు కట్టుబడి ఉంది సోనియా గాంధీ

రాజీవ్ గాంధీ చనిపోయాక ఏడేళ్లు అజ్ఞాత జీవితం గడిపారు సోనియా గాంధీ

ప్రజలు కోరుకుంటే సోనియా గాంధీ రాజకీయాల్లోకి వచ్చారు

దేశంలో పార్టీలు... రాజకీయాలు అధ్యయనం చేశారు

కాంగ్రెస్ కార్యకర్తల ఆలోచన మేరకు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గా పని చేశారు.

మిత్రపక్షాలు కోరినా.. ప్రధాని గా ప్రమాణ స్వీకారం చేయలేదు సోనియా గాంధీ

రాహుల్ గాంధీ నీ అడిగినా.. ఆయనకూడా వద్దన్నారు

సోనియా గాంధీ..రాహుల్ గాంధీ .. మన్మోహన్ సింగ్ ను ప్రధాని చేశారు

నాకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే నేను కోట్లాడతా అలాంటిది.. ప్రధాని సిటీ వచ్చినా.. వదిలేశారు సోనియా గాంధీ..రాహుల్ గాంధీ లు

బీజేపీ నాయకులు... ఈ త్యాగం చేస్తారా..?

సోనియా గాంధీ..రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బీజేపీ నేతలలో ఎవరికైనా ఉందా..?

త్యాగం చేసే సత్తా మీకు ఉందా..?

ఇవాళ బీజేపీ నేతలు ఇలా ఉన్నారు అంటే ... అద్వానీ..వాజ్ పాయి ల త్యాగం

త్యాగాల మీద చర్చించే సత్తా మీకు ఉందా..!?

త్యాగం చేసే గుణం మీకు ఉంటే అద్వానీ ప్రధాని అయ్యేవారు

మీరా సోనియా గాంధీ పై మాట్లాడేది

సోనియా గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు

బీజేపీ వాళ్ళు బుద్ధి ఉండి మాట్లాడుతున్నారా..? లేక మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు

59 ఏళ్ళు అయ్యింది ఇందిరా గాంధీకి కోడలై

నిన్న మొన్న పుట్టిన వాడు కూడా మాట్లాడుతున్నారు

సోనియా గాంధీ కాలి గోటికి కూడా సరిపోరు బీజేపీ నేతలు

అలాంటి మీరా మాట్లాడేది

రాహుల్ గాంధీ ఈ మధ్యకాలం లో బీజేపీ అధికారంలోకి ఎలా వచ్చింది అని బయటకు తెచ్చాడు

బీజేపీ మూడు సార్లు అధికారంలోకి రావడానికి ఓట్ల దొంగతనం కారణం

ఇద్దరు కూడా ఉండలేని ఇంట్లో వంద మంది ఓటర్లు ఉన్నారు

ఎన్నికల కమిషన్ నిద్ర పోతుందా..?

చనిపోయిన ఓటర్లు కూడా రాహుల్ గాంధీ దగ్గరికి వచ్చారు

బీజేపీ ప్రభుత్వానికి కాలి కింద భూమి కదులుతుంది

ఎన్నికల కమిషన్ బీజేపీ కి తొత్తులుగా మారారు

ఓట్ల చోరీ గురించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతుంటే...

సమాధానం చెప్పుకోలేని బీజేపీ నేతలు సోనియా గాంధీ గురించి మాట్లాడుతున్నారు

అటల్ బిహారీ వాజ్ పాయ్..అద్వానీ లాంటి విలువలతో నడుస్తున్న బీజేపీ కాదు ఇది

బీజేపీ నేతలకు తప్పు చేశాం అని భయం మొదలైంది

ప్రజాబలం

16 ఆగస్ట్ 2025 శనివారం

# ఇప్పటికీ అందని స్వాతంత్ర్య ఫలాలు

భారత దేశం స్వాతంత్ర్యం సాధించుకొని నేడు 79 సంవత్సరాలు కావస్తున్నా స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రతి పౌరుడికీ సమానంగా లభించకపోవడం మూలంగా స్వాతంత్ర్యానికి అర్థం లేకుండాపోయింది. నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేసి, దేశ ప్రజలు స్వదేశంలో స్వపరిపాలలో స్వేచ్ఛ, సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో బతకాలని నాడు బ్రిటిష్ పాలకులతో అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించి పెడితే, నేడు భారత దేశానికి స్వాతంత్ర్య, గణతంత్రం సాధించుకున్నప్పటికీ అనుకున్న విధంగా సంపూర్ణమైన ప్రగతిని సాధించకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానమైనది బ్రిటిష్ పాలకులనుండి విముక్తిఅయి దేశంలో ఉన్న కుల, మతాలకతీతంగా పాలన వ్యవస్థలో సామాజిక న్యాయం లేకపోవడం మూలంగానే నేడు స్వాతంత్ర్య, గణతంత్ర ఫలాలు అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయంగా దక్కలేదనట్టుగా అనేక గణాంకాలు పరిశీలిస్తే నిరూపణ అవుతుంది. నాడు మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ చెప్పినట్టుగానే బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని వీడి భారతీయులు పాలించుకున్నంత మాత్రాన విప్లవాత్మకమైన మార్పులు రావాని ముందుగానే చెప్పారు. అదే నేడు నిరూపణ అవుతున్నది. కానీ రాజ్యాధికారంలో కుల, మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాలకు సమానత్వం ఉన్నప్పుడే సామాజిక న్యాయం అమలవుతాదని పూలే, అంబేద్కర్ మహనీయులు ఆనాడే జోస్యం చెప్పారు. బ్రిటిష్ పాలకులను తరిమివేసి భారతదేశంలో ఉన్న 10% అగ్రవర్ణాలు కేంద్ర, రాష్ట్ర కార్య శాసన న్యాయ నిర్వహణ వ్యవస్థలో అత్యధిక సింహ భాగం ఉండటం మూలంగా పరిపాలన అంగాల్లో సామాజిక న్యాయం లోపించడం మూలంగా భారత దేశంలో సామాజిక న్యాయం లోపించి, దేశ ఆర్థిక వ్యవస్థ బలహీన పడినట్లుగా నిరూపణ అవుతున్నది.

అనేక గణాంకాలు చెప్తున్నట్టుగా భారత దేశంలో 90% సంపద అగ్రవర్ణాల చేతిలో ఉంటే, 10% సంపద అణగారిన వర్గాల చేతుల్లో ఉన్నట్లుగా నిరూపణ అవుతున్నది. అలాంటప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా, రష్యాలని వెనక్కి నెట్టేలా ఏ విధంగా నిర్మాణం అవుతాది? గణతంత్ర దేశం కదా మరి గణతంత్రం అనగా ఏంటి? దేశ పరిపాలన, సంపద, వ్యాపారం ఇలా సమస్త రంగాల్లో సమాన వాటాన్ని ప్రతి తలకి పంచుకొని దేశ సహజ వనరులను ప్రతి పౌరుడు అనుభవిస్తూ, దేశ అభివృద్ధికి పాటుపడేలా పనిచేయడమే గణతంత్ర రాజ్యానికి నిదర్శనం. కానీ దేశంలో అలా జరగకుండా, కేంద్ర, రాష్ట్ర అధికారాలు, సంపద, భూమి, సమస్త రంగాలు మైనారిటీలుగా ఉండి, అధికారంలో ఉన్న అగ్రవర్ణాల ఆధీనంలో బందీ అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాలతో పోటీపడుతూ బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన మూడవ, నాల్గవ దేశంగా భారతదేశం అవతరించనున్నదని చెప్తున్నారు.

కానీ అగ్రవర్ణాలతోపాటు సమానంగా అణగారిన వర్గాల సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, జీవనవిధానంలో విప్లవాత్మక మార్పు రాకుండా, సామాన్య నిరుపేద కుటుంబాలకి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా, కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా 3 లేదా 4 ఆర్థిక శక్తి కలిగిన దేశంగా భారతదేశం అవతరించిందో దేశ పౌరులకు ఆధారాలతో సహా రుజువు చేయాలి. నిరూపణ చేయలేకుంటే కేంద్ర ప్రభుత్వం దేశప్రజలను మభ్యపెడుతున్నదని చెప్పడానికి నిదర్శనం! కానీ దేశంలో 100 కోట్లుకు పైగా ఉన్న అణగారిన వర్గాలకి నేటికి మౌలిక సదుపాయాలు లేక ఏదో భారత రాజ్యాంగ పుణ్యమా అని కొంత మెరుగైన జీవితాన్ని గడపగలుగుతున్నారు. అంతేగాని అణగారిన వర్గాలకు అంబేద్కర్, భారత రాజ్యాంగం చేసిన మేలు తప్ప. అందుకు అతీతంగా దేశ అగ్రవర్ణ పాలకులు చేసిన మేలు శూన్యం. దానికి నిదర్శనమే దేశంలో అణగారిన వర్గాలు అస్వతంత్రులుగా బతుకుతూ కార్మిక, కూలీలుగా వెట్టి చాకిరీ చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కానీ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న తదనంతరం నేటి వరకు కేంద్ర, రాష్ట్ర పరిపాలన వ్యవస్థలో అన్ని సామాజిక వర్గాలకు సమాన వాటా ఇచ్చి, అదే విధంగా దేశ సంపదలో, సమస్త రంగాల్లో సమాన వాటాను పంపిణీ చేసి, ప్రభుత్వ అంగాలైన శాసన కార్య న్యాయ వ్యవస్థలో అన్ని సామాజిక వర్గాలకి సమాన వాటా ఇచ్చి ఉన్నట్లయితే నేడు భారత దేశమే ప్రపంచ దేశాలకు పెద్దన్నగా ఉండేది. కాబట్టి ఇప్పటికైనా అగ్రవర్ణ పాలకులు పరివర్తన చెంది, భారతదేశ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరివర్తన దృష్టిలో పెట్టుకొని రాజ్యాధికారంలోను సమస్త రంగాల్లో దేశంలో ఉన్న అన్ని సామాజిక వర్గాలకు సమాన వాటా ఉండేలాగా గొప్ప మనసు చేసుకొని అగ్రవర్ణ పాలకులు, వ్యాపారులు పరివర్తన చెంది మన పూర్వీకులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య, గణతంత్ర దేశానికి పరిపూర్ణమైన అర్థం వచ్చేలా జీవించాలి! లేకుంటే భవిష్యత్తులో అగ్రవర్ణాల భూస్వామ్య, పెట్టుబడిదారీ అసమానత్వ పాలనకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం 10% అగ్రవర్ణాలకు, 90% అణగారిన వర్గాలకు మధ్య సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక, సమన్యాయం కోసం మరో స్వాతంత్ర్య సంగ్రామం పుట్టినా ఆశ్చర్యం లేదు! కాబట్టి బుద్ధిజీవులైన మానవులుగా కుల, మత తారతమ్యాలు లేకుండా ప్రతి పౌరుడికీ దేశ స్వాతంత్ర్య, గణతంత్ర ఫలాలు అందించడమే నేడు పాలకులపై ఉన్న తక్షణ, సహజ కర్తవ్యం. ఇట్టి విషయాన్ని దేశ పౌరులకు తెలిసేలా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించే కీలక భాగమైన ప్రింట్ మరియు ఎలక్ట్రాన్ మీడియా కూడా నిరంతరం అనేక విధాలుగా ప్రచారం చేయాల్సిన అవసరం మీడియా రంగంపై కూడా ఉన్నదనే విషయాన్ని మేధావులు, విద్యావంతులు, సామాన్యులు సైతం గ్రహించాల్సిన చారిత్రక సత్యం.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న అదనపు ఎస్పీ డి. చంద్రయ్య.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 15 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ డి. చంద్రయ్య కి, భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ కి ఎంపిక చేయగా,ఈరోజు గోల్కొండ ఖిలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్‌ను అందుకున్నారు.

ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ అందుకున్న డి.చంద్రయ్య ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే, ఐపీఎస్ అభినందించారు.ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన డి. చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్.ఐ గా పోలీస్ శాఖలో చేరి శిక్షణ అనంతరం ఎస్.ఐ తొలిసారిగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ వరంగల్ లో భాధ్యతలు చేపట్టి, వరంగల్ లో పలు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు.అనంతరం 2007 సంవత్సరంలో ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించి ఇన్స్పెక్టర్ గా వరంగల్, ఆదిలాబాద్,ఖమ్మం జిల్లాలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పని చేసారు.2017 సంవత్సరం లో డిఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించి రామగుండం కమిషనరేట్ లో క్రైమ్ ఏ సి పి గా,హన్మకొండ, సైబరాబాద్ లలో ఏసీపీ క్యాడర్ లో ముఖ్య బ్యాధ్యతలుఅందించారు.అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ కళాశాలలో పని చేసారు.అదే సమయంలో 2021 సంవత్సరంలో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి జిల్లాలో విధులు నిరహిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవ పథకం, ఉత్తమ సేవ పథకాలతో అందించడం జరిగింది.అదేవిధంగా ఈ రోజు మహెూన్నత సేవ పథకం కూడా అందుకోవడం జరిగింది.34 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ కి గణతంత్ర వేడుకలను పురస్కరించుకోని ఎంపిక చేసింది.

## మంగళ్ పాండే వేషధారణలో అలరించిన చిన్నారులు..



**కూకట్ పల్లి( ప్రజాబలం) ఆగస్టు 15 :**మంగళ్ పాండే ఈ పేరు వినని భారతీయుడు ఉండడు. 1857 లో తొలి స్వాంతంత్ర సంగ్రామంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి. 19 జూలై 1827 లో నగ్వా గ్రామం, ఎక్కువ బల్లియా జిల్లా, అవధ్ ప్రాంతం, ఉత్తర్‌ప్రదేశ్‌లో, సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. వారి పేదరికమే వారిని బ్రిటీష్ సైన్యంలో చేరేందుకు ప్రేరేపించింది.

బెంగాల్ నేటివ్ ఇన్ ఫాంట్రీలో ఒక సాధారణ సిపాయిగా పనిచేసిన మంగళ్ పాండే 1857ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటాని నాంది పలికాడు.మంగళ్ పాండే 34 వ బ్రిటిష్ బెటాలియన్ లో పనిచేసిన అతిచిన్న వయస్సు గల బ్రాహ్మణ యువకుడు .ఒకనాడు బ్రిటీష్ రైఫిల్స్‌లో మందుగుండు పెట్టి, వాటిని ఉపయోగించడానికి ఆవు మాంసపు కొవ్వు, పంది మాంసపుకొవ్వు ఉపయోగించేవారు. ఆ కొవ్వును సైనికులు నోటితో కొరకాల్సి ఉంటుంది. ఒకసారి మంగళ్ పాండే ఒక గ్రామం ద్వారా వెళుతుండగా వారికి దాహం వేసింది. దగ్గరలో ఒక స్త్రీ బావిలో నీరు తోడుతుండటం చూసి, అక్కా నాకు దాహంగా ఉంది, కాస్త నీరు ఇస్తావా అని అడిగారు. దానికి బదులుగా ఆ వనిత, తమ్ముడూ నువ్వు బ్రిటీష్ సైన్యంలో పనిచేస్తున్నావు. గోమాత మాంసపు కొవ్వును నీ నోటితో స్పృశిస్తావు. గోవు ఎంతో పవిత్రమైనది. నీకు నీరిస్తే, నీరు కూడా అపవిత్రమవుతుంది. క్షమించు తమ్ముడూ అని చెప్పడంతో మంగళ్ పాండే లో ఆలోచనను రగిలించింది. అదే క్రమంగా బ్రిటీష్ వారిపై తిరుగుబాటుకు కారణమయ్యింది.

1857 లో జరిగిన ఆ పోరాటం కారణంగా 300 పట్టణాలకు భారతీయులు స్వాతంత్రం సాధించగలిగారు. ఆ తిరుగుబాటులో ఆంగ్లేయుల తలలు నరికారు భారతీయ వీరులు. కానీ కొందరు రాజుల కుట్రల కారణంగా ఉచ్చు మరింత బిగిసి ఆంగ్లేయులు ఇంకో 90 ఏళ్ళ పాటు పాలించే అవకాశం దక్కిందని రాజీవ్ దీక్షిత్ తన ఉపన్యాసంలో చెప్పారు. అటు తర్వాత 8 ఏప్రియల్ 1857 లో మంగళ్ పాండేను బ్రిటీష్ వారు ఉరిదీశారు.కాలం విసిరిన సవాలును స్వీకరించిన మంగళ్ పాండే ఒక గొప్ప ఉద్యమకారుడు. భారతదేశ స్వతంత్ర్య చరిత్రలో చిరస్మరణీయుడుగా నిలిచిపోయాడు. ఇలాంటి వారిని మనం గుర్తు చేసుకోవటం ప్రతీ భారతీయుని కర్తవ్యం. ఈ సందర్భముగా చిన్నారుల మంగళ్ పాండే లాగా వేషధారణను ధరించి అతనికి నివాళులర్పించారు.

## వెన్నవెల్లి వాసి మత్తి కొండలరావు కు ప్రశంసా పత్రం



**ఖమ్మం ప్రతినిధి ఆగస్ట్ 15 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం వెన్నవెల్లి కి చెందిన ఐటిడిఏ ఏటూరునాగారం లో జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గా పనిచేస్తున్న మత్తి కొండలరావుకు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్రా, ఐ ఏ ఎస్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రం అందుకున్నారు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అందజేసే ప్రశంసాపత్రాల్లో భాగంగా ఈ ప్రశంసా పత్రం ఆయన పొందారు గిరిజన యువతకు వివిధ రంగాల్లో శిక్షణ అందజేసి ప్రైవేటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగాలకి సంబంధించి ఉచిత శిక్షణ అందజేయటం తదితర కార్యక్రమాల్లో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ ప్రశంసా పత్రం పొందారు ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో గిరిజన యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## 10 వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలు





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా ఆగస్టు 15:**జిల్లాలో 2024-25 సంవత్సరంలో 10వ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఒక్కొక్కరి రూ. 10 వేల చొప్పున చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి.

శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని గత సంవత్సరం పదవ తరగతిలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

జానం సోనీ, (579 మార్కులు), చీకటి త్రివేణి (572 మార్కులు), జెడ్పీహెచ్ఎస్, బాలికలు, మూసాపేట, కూకట్పల్లి మండలం, కుర్మ రాజ్ కుమార్, (563 మార్కులు) ,సూరారం కాలనీ, కుత్బుల్లాపూర్, మండలం శీలంశెట్టి ఎస్.వి.ఎస్.ఎస్. సాయి విగ్నేష్ (561 మార్కులు), మల్కాజిగిరి లలో చదువుకున్న ఉత్తమ ఫలితాలు సాదించినందున విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల చొప్పున మొత్తం రూ.40 వేల విలువగల చెక్కులను డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ అందజేశారు.

భవిష్యత్ లో మరింత శ్రమించి ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.

## రాజ్‌భవన్‌లో 'ఎట్ హెూం' తేనీటి విందుకు హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ ఆగష్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో 'ఎట్ హెూం' కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందుకు సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు వెళ్లి గవర్నర్, సిఎం పలకరిం చారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రంలోని ప్రముఖులను గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానించి తేనీటి విందు ఇవ్వడం ఆన వాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకులు, ప్రముఖులు రాజ్‌భవన్‌కు వచ్చారు. వీరందరికి తగిన ఏర్పాట్లు చేశారు. రాజ కీయ నేతలు రానున్న నేపథ్యంలో రాజ్‌భవన్ దారిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రాజ్‌భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ చేశారు. ప్రజలందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు.

# రామగుండం కమిషనరేట్ ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ

**స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**
**భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి.**



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశ మంతటా ఈ రోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు.స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు.పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై,శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు.ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు.ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్,స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఎ ఓ శ్రీనివాస్,సీఐ లు,ఎస్సై లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి,సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ ,సిపిఓ,ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ నియోజకవర్గంలోని గన్‌ఫౌండ్రీ డివిజన్ లోని డా॥ బి ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ నియోజకవర్గంలోని జయ్ గణేష్ భక్తి సమితి గోషామహల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొర్రి రాధాక్రిష్ణ



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి** 15 ఆగష్టు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈసమియా బజార్ వెల్ఫేర్ కమిటీ, సిటిజన్స్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అని బస్తీ సంగమ్ ప్రధాన కార్యదర్శి బద్దం సతీష్ గౌడ్ తెలుపుతూ ఇకర్యక్రమంలో దిలీప్ ఘనటే, నవీన్ గౌడ్, జైసింహ, వెంకట్, నాగరాజ్, బాలరాజ్ గౌడ్, లింగేష్, లడ్డు,సేవాదళ్ నాయకులు ఇఫతేఖర్, రజినీకాంత్, మహేందర్, విట్టల్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# మర్వాడీ గో బ్యాక్.... హిందూ సమాజాన్ని చీల్చే మహా కుట్ర

**కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం చేస్తున్న డ్రామాలివి**
**పాతబస్తీని ఐఎస్ఐ అడ్డాగా మార్చిన రోహింగ్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?**
**మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... రోహింగ్యాలు గో బ్యాక్ ఆందోళనలు చేస్తాం...**
**మేం ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ గెలిచేదా?**
**ఇండీ కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా?**
**రాహుల్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు**
**అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది**
**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....**

హైదరాబాద్ ఆగష్టు 15 హైదరాబాద్ యూసుఫ్ గూడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడితో కలిసి తిరంగా ర్యాలీని ప్రారంభించిన బండి సంజయ్ మర్వాడీ గో బ్యాక్ పేరుతో కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నాయకులు డ్రామాలాడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మర్వాడీలు వ్యాపారం చేసుకుంటే తప్పేముందని ప్రశ్నించారు. "మర్వాడీలు ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. తెలంగాణను దోచుకోలేదు. వ్యాపారాలు చేసుకుంటూ సంపదను స్రుష్టించారు. జీడీపిని పెంపులో వారి పాత్ర చాలా ఉంది. హిందూ సనాతన ధర్మం కోసం పాటుపడుతున్నారు. అట్లాంటి మర్వాడీలు తెలంగాణ నుండి ఎందుకు వెళ్లిపోవాలి?"అని ప్రశ్నించారు. మర్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు మొదలయ్యాయని అన్నారు. హిందూ కుల వ్రుత్తులను దెబ్బతీసేలా మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులను ఒక వర్గం వారే నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మర్వాడీ గో బ్యాక్ ఉద్యమాలు చేస్తే... బీజేపీ పక్షాన ఒక వర్గం నిర్వహించే మటన్ షాపులు, డ్రై క్లీనింగ్ షాపులకు వ్యతిరేకంగా హిందూ కుల వ్రుత్తులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీంతోపాటు రోహింగ్యాల గో బ్యాక్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని యూసుఫ్ గూడలో బీజేపీ సెంట్రల్ జిల్లా శాఖ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ" కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వ్రుత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం.79వ స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరుతో ర్యాలీలను ఘనంగా నిర్వహిస్తున్నాం. గతంలో కాంగ్రెస్ మూర?త్వ పాలనలో జాతీయ జెండా పండుగను కూడా నిర్వహించుకోలేకపోయాం. జాతీయ జెండా పండుగను కొందరికే పరిమితం చేశారు. నరేంద్రమోదీ వచ్చాక ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరేసేలా చర్యలు తీసుకున్నారు. వేలాది మంది బలిదానాలు, లక్షలాది మంది త్యాగాలు, కోట్లాది మంది పోరాటాలవల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.నరేంద్రమోదీ పాలనలో అనేక మార్పులు వచ్చాయి. ఇకపై చరిత్ర చెప్పుకోవాలంటే నరేంద్రమోదీకి ముందు, ఆ తరువాత పాలన అంటూ చెప్పుకునే పరిస్థితి వచ్చింది. 370 ఆర్టికల్ రద్దుతో శ్యామాప్రసాద్ కలలను సాకారం చేశారు. కాశ్మీర్ పై జాతీయ జెండాను ఎగరేయగలుగుతున్నామంటేకొంతమంది కమ్యూనిస్టుల ముసుగులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకాలివి. మార్వాడీలు హిందూ సనాతన ధర్మాన్ని కొనసాగిస్తున్నారు. వాళ్లు ఏనాడూ తెలంగాణ సంపదను దోచుకోలేదు. కొంత మంది మాదిరిగా తెలంగాణను దోచుకోలేదు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదు. వాళ్లు వ్యాపారాలు చేస్తూ తెలంగాణ జీడీపీని పెంపులో కీలక పాత్ర పోషించాలి. ఈ దేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించే హక్కుంది. తెలంగాణలో ఇతర రాష్ట్రాలవాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లు ఉండకూడదని అంటున్నారా?సిగ్గుండాలే. ఇతర దేశాల నుండి వచ్చిన రోహింగ్యాల గురించి ఎందుకు మాట్లాడటం లేదు? హైదరాబాద్ లో ఎంతో మంది రోహింగ్యాలు పాతబస్తీని అడ్డాగా మార్చి ఐఎస్ఐ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. రోహింగ్యాలవల్ల ఎప్పటికైనా తెలంగాణకు ప్రమాదముందని నివేదికలు వస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు?మటన్ ఎవరు కొట్టాలి? హిందువులైన కటికోళ్లు మటన్ కొట్టాలి. హిందూ రజకులు బట్టలుతుకుతారు. కానీ ఇక్కడ ఏం జరుగుతోంది. నయీం మటన్ షాపు, సలీం డ్రై క్లీన్ షాపులు పెడుతుంటే ఎందుకు స్పందించడం లేదు. హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర జరుగుతోంది. రోహింగ్యాలు గో బ్యాక్.. హిందువుల కుల వ్రుత్తులను కాపాడాలని మేం ఉద్యమం చేస్తాం.ఓట్లను తొలగించేది, చేర్పించేది ఎన్నికల సంఘం పని. ఓట్లకు బీజేపీకి సంబంధం ఏముంది? ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ద సంస్థ. నిజంగా ఓట్ల చోరీ మా చేతుల్లో ఉంటే మాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? అన్నీ సీట్లలో గెలిచేవాళ్లం కదా? తెలంగాణ, కర్నాటకలో బీజేపీయే అధికారంలోకి వచ్చేది కదా? నేనడుగుతున్నా తెలంగాణలో ఓట్ల చోరీ చేసే కాంగ్రెస్ గెలిచిందా? ఓట్ల చోరీ చేసే కర్నాటకలో గెలిచిందా? ఓట్ల చోరీ చేసే ఇండీ కూటమి 230 ఎంపీ సీట్లను గెలుచుకుందా? మీరు గెలిస్తే ప్రజాస్వామ్యం.. ఓడిపోతే ఓట్ల చోరీ జరిగినట్లా? వాళ్లు చేస్తే సంసారం... మేం చేస్తే వ్యభిచారమా? ఇదేం పద్దతి?అంతెందుకు... పాతబస్తీలో అడ్డగోలుగా దొంగ ఓట్లున్నాయని అనేక ఆందోళనలు చేస్తున్నారు. ఒక్క ఇంటిలో 300 ఓట్లున్నాయి? వాటిని తీసేయాలా? వద్దా? కాంగ్రెస్ సమాధానం చెప్పాలి. వాటిని మీరు ఎందుకు తొలగించాలని ఎందుకు ఈసీకి చెప్పడం లేదు?60 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దోచుకుంది. 11 ఏళ్లపాటు బీజేపీ అధికారంలో ఉంటే కాంగ్రెసోళ్లు ఓర్వలేకపోతోంది.

ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తోంది. రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బతుకు కుక్కలు చింపిన విస్తరిలా మారింది. ఇకనైనా తీరు మార్చుకోకపోతే ఆ పార్టీకి పుట్టగతులుండవని హెచ్చరించారు.



జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కన్నుల పండువగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.
జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి
పాల్గొన్న కమిషనర్ ఆర్ వి కర్ణన్, కార్పొరేటర్ లు,ఉద్యోగులు, సిబ్బంది





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి**తేది 15 ఆగష్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కోఠి ప్రాంతం వీర నారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వద్ద మెట్టు సాయికుమార్ చైర్మన్, ఫిషరీస్ కార్పొరేషన్, తెలంగాణ ప్రభుత్వం,జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు నర్సింగ్ నేత టీపీసీసీ చెనత విభాగం ప్రధాన కార్యదర్శి, బద్దం సతీష్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ లీడర్, చేతనే యూత్ కాంగ్రెస్ నాయకుడు, వినోద్ కుమార్ కాంగ్రెస్ నాయకులు, శివకుమార్, రజినీకాంత్ సేవాదళ్ నాయకులు, శ్రీనివాస్ చారీ, రూపేష్ కుమార్, కే. శ్రీనివాస్, బ్రిజేష్ కుమార్, సైని శ్రీనివాస్, ప్రదీప్ గౌడ్,

# స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్దతిలో నాడు అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం..సత్యం శ్రీరంగం

## స్వాతంత్ర్య పోరాటంలో మహానుభావుల సేవలు చిరస్మణీయం



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 15:**కూకట్ పల్లి నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని పలు డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ చైతన్య స్కూల్ కూకట్ పల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా హాజరైన స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాలను ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణపాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి సమకూర్చి పెట్టారని. ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని అన్నారు. బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్నఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్చిన్నం చేయడానికి ప్రయతిస్తున్నాయని, వారి నుంచి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వాతంత్ర పోరాట వీరులను స్మరిస్తూ.. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ శ్రీనివాస్ రెడ్డి, విజయ గణపతి ఆలయ చైర్మన్ రాకేష్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమంత్, అశోక్, విఠల్ రెడ్డి, నరసింహ యాదవ్, జమీల్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్, శ్రీనివాస్ రెడ్డి, ఆదిరెడ్డి, కనకయ్య, కలికోట శంకర్, మహేష్, బండి సుధా, స్వరూప గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, శివ కుమార్ గౌడ్, ప్రసన్న, భరత్, రాము గౌడ్, జెల్ల శివ, పర్వేజ్, జాన్ దేవదానం, జిబిన్, అంజిరెడ్డి, శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎమ్ శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజ, కోఆర్డినేషన్ మురళి కృష్ణ, ప్రిన్సిపాల్ సునీల, డీన్ శ్రీనివాస్, ఇంఛార్జిస్ సంతోష్, దుర్గ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ**

**లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ**





**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు - 15 (ప్రజాబలం ప్రతినిధి)**దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ

జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణుని రథయాత్ర



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15** జమ్మికుంట పట్టణంలో కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక గీత మందిర్ నుండి పురవీధుల గుండా రథయాత్ర నిర్వహించారు. ఈ రథయాత్రలో మహిళలు కోలాటాలు ఆడుతూ చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలో మురిపిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా భజనలు కీర్తనలు నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరిగాయి.

## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు చేస్తుండగా విద్యార్థులకు కరెంట్ షాక్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు, అటెండర్కు కరెంట్ షాక్ తగిలింది. స్వాతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేస్తుండగా ప్రమాదం జరిగింది. నలుగురిని ఆసుపత్రికి తరలించారు.

# వికసిత భారత లక్ష్యాలు అందుతున్నాయ్...

న్యూఢిల్లీ, ఆగస్టు 15, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం ఎర్రకోట మీద జాతీయ జెండా ఎగురవేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడి నుంచి ప్రధాని మోదీ వరుసగా 12వ సారి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారత రాజ్యాంగాన్ని బలోపేతం చేయడంలో తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పాత్రను ప్రధాని మోదీ ప్రశంసించారు. ప్రధాని మోదీ ఈ రోజు తన ప్రసంగంలో మాట్లాడుతూ, "స్వాతంత్ర్య దినోత్సవ వేడుక 140 కోట్ల ప్రజల తీర్మానాల పండుగ. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశ సత్తా చాటిన సైనికుల ధైర్య సాహసాలకు సెల్యూట్" అని అన్నారు."ఈ రోజు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతిని జరుపుకుంటున్నాం. భారత రాజ్యాంగం కోసం ఎంతో చేసిన మొదటి గొప్ప వ్యక్తి ఆయన. ఆర్టికల్ 370ని రద్దుచేసి ఒకే దేశం-ఒకే రాజ్యాంగం అనే సూత్రాన్ని మనం గ్రహించినప్పుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నిజమైన నివాళి అర్పించాము. నేడు ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నారు. ఈ రోజు ఎవరినీ విమర్శించడానికి ఇక్కడికి రాలేదు. కానీ 4, 5 దశాబ్దాల కిందట దేశంలో సెమీకండక్టర్ల గురించి మాట్లాడుకున్నారు, కానీ దాన్ని ఎవరూ పట్టించుకోలేదు. ఈ రోజు మనం ఆ పని చేశాం. దేశంలో 6 యూనిట్లను భూమిపై ప్రారంభిస్తున్నాము. ఈ సంవత్సరం చివరికి మేడ్ ఇన్ ఇండియా చిప్‌లను ప్రారంభిస్తాము""మన దేశం అనేక దశాబ్దాలుగా ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై పోరాడుతోంది. భారతదేశం ఇకపై అణు బెదిరింపులను సహించేది లేదు. ఆపరేషన్ సిందూర్‌లో మీరు స్వావలంబన, మేడ్ ఇన్ ఇండియాను గమనించారు. ఈ ఆయుధాలు మా వద్ద ఉన్నాయి. అవి శత్రువును క్షణంలో నాశనం చేయగలవు. మనకు సొంతంగా స్వావలంబన లేకుంటే, ఇతర దేశాలు మాకు మద్దతు ఇస్తారా లేదా అని ఆందోళన ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ అనేది ఉగ్రవాదంపై పోరాటానికి సూచన. ఏప్రిల్ 22 తర్వాత, మేము మా సైన్యానికి స్వేచ్ఛ ఇచ్చాము. పాకిస్తాన్‌లో విధ్వంసం చాలా పెద్దది, 9 ఉగ్రవాద స్థావరాలు నాశనం చేయడం మామూలు విషయం కాదు. ప్రతిరోజూ కొత్త విషయాలు వెల్లడవుతున్నాయి, అందుకు సంబంధించి కొత్త సమాచారం వస్తోంది" అని మోదీ అన్నారు.ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 'నయా భారత్' అనే థీమ్‌తో జరుగుతున్నాయి. ఇది 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆపరేషన్ సిందూర్ విజయాన్ని హైలైట్ చేస్తున్నాయి. జ్ఞానపథ్‌లో, వ్యూ కట్టర్‌లో ఆపరేషన్ చిహ్నం ఉంది. దాని థీమ్‌తో ప్రేరణ పొందిన ఫ్లవర్ ప్రజెంటేషన్ ప్రదర్శనలతో ఇది పూర్తి చేస్తారు.ఎర్రకోటలో ప్రసంగించే ముందు, ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. 'వికసిత్ భారత్' కోసం ఒక విజన్‌ను షేర్ చేసుకుంటూ ప్రధాని మోదీ ఇలా రాసుకొచ్చారు. "అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ రోజు మనం స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేయడానికి, 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించడానికి మరింత కష్టపడి పనిచేయాలి. అమరవీరుల త్యాగాలు మనల్ని ప్రేరేపించాలని కోరుకుంటున్నాను. జై హింద్!" అని మోదీ పోస్ట్ చేశారు.

# ఆ ప్రాంతాల్లో భూముల ధరలు రెట్టింపు

హైదరాబాద్, ఆగస్టు 15, భూముల మార్కెట్ విలువ పెంపుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న స్థిరాస్తుల మార్కెట్ విలువను సవరించాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించింది. ప్రభుత్వ మార్కెట్ విలువకు, బహిరంగ మార్కెట్ ధరకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ సవరణ ప్రధాన లక్ష్యం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష నిర్వహించిన వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించారు.స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హన్మంతు జిల్లా రిజిస్ట్రార్లు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మార్కెట్ విలువ సవరణ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఇరవై మున్సిపాలిటీలు, ఏడు నగర పాలక సంస్థల పరిధిలో జరగనుంది. జిల్లా రిజిస్ట్రార్ల నివేదిక అందిన వెంటనే కొత్త మార్కెట్ విలువలను అమల్లోకి తీసుకురానున్నారు.నివాస ప్రాంతాల మార్కెట్ విలువ ఒకే తరహాలో నిర్ణయించబడుతుంది. ప్రధాన రహదారుల పక్కన ఉన్న కాలనీలు, బజార్లలోని స్థిరాస్తులను వాణిజ్యపరంగా పరిగణిస్తారు. స్థానిక సంస్థల పరిధిలోకి కొత్తగా వచ్చిన గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సవరణపై నిర్ణయం తీసుకుంటారు. కొన్నిచోట్ల బహిరంగ మార్కెట్ విలువ కన్నా ప్రభుత్వ మార్కెట్ విలువ ఎక్కువగా ఉందని ఫిర్యాదులు రావడంతో, అటువంటి ప్రాంతాల్లో వాస్తవ విలువను నమోదు చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు.ఓఆర్ఆర్ లోపల, వెలుపల ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు 60 శాతం రాబడి వస్తోంది. ఈ మార్కెట్ విలువ సవరణ ద్వారా ప్రభుత్వానికి అదనంగా దాదాపు రూ.2 వేల కోట్ల వరకు ఆదాయం పెరిగే అవకాశం ఉందని అంచనా. మేడ్చల్, నాగారం, పోచారం, తూముకుంట, ఆదిభట్ల, జల్‌పల్లి, దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, కొంపల్లి, మణికొండ, నార్సింగి, పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్, తుక్కుగూడ, తుర్కయాంజల్ మున్సిపాలిటీల్లో మార్కెట్ విలువ పెంచనున్నారు. నిజాంపేట, ఫీర్జాదిగూడ, బోడుప్పల్, జవహర్‌నగర్, బడంగ్‌పేట, మీర్‌పేట, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లలోనూ పెంపు ఉంటుంది.

# కేసీఆరే బెటర్.

## మూడ్ ఆఫ్ ది సర్వే



హైదరాబాద్, ఆగస్టు 15, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటింది. సీఎంగా రేవంత్‌రెడ్డి పాలన తొలి ఏడాది వరకు బాగానే సాగినట్లు అనిపించింది. కానీ, ఇప్పుడు పెద్దగా పనులేమీ చేసినట్లు కనిపించడం లేదు. పథకాలు ముందుకు సాగడం లేదు. హామీలు అమలు కావడం లేదు. ఈ భావన ప్రజల్లో కనిపిస్తోంది. ఈ తరుణంలో మూడ్ ఆఫ్‌ది పీపుల్స్ అండ్ పబ్లిక్ సంస్థ నిర్వహించిన తాజా సర్వేలో సంచలన నిజాలు వెల్లడయ్యాయి. ఈ సర్వేలో ఏ సీఎం పాలన బాగుందని అడిగిన ప్రశ్నకు మెజారిటీ ప్రజలు కేసీఆర్‌కే ఓటు వేశారు. సర్వేలో ప్రజలు కేసీఆర్ పాలనకు 55.68% మద్దతు ఇవ్వగా, రేవంత్ రెడ్డికి 28.40% మాత్రమే మద్దతు లభించింది.కేసీఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పాలన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రాష్ట్ర అభివృద్ధికి గణనీయమైన కృషి చేసిందని చాలా మంది భావిస్తున్నారు. అందుకే సర్వేలో 55.68% మంది కేసీఆర్‌కు మద్దతు ఇచ్చారని తెలుస్తోంది. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఈ భావోద్వేగ కారణం ఇప్పటికీ ప్రజల మనసుల్లో బలంగా నాటుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ భగీరథ వంటి పెద్ద ఎత్తున నీటిపారుదల తాగునీటి పథకాలు, 24 గంటల విద్యుత్ సరఫరా వంటివి ప్రజల్లో సానుకూల ఆలోచన కలిగించాయి. రైతు బంధు, దళిత బంధు, ఆసరా పెన్షన్లు వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించాయి. అవినీతి ఆరోపణలు మరియు పరిపాలనలో కొన్ని వివాదాలు కూడా ఉన్నప్పటికీ, సర్వే ఫలితాలు కేసీఆర్‌కు ఇప్పటికీ బలమైన మద్దతు ఉందని సూచిస్తున్నాయి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చింది. సర్వేలో 28.40% మద్దతు మాత్రమే రేవంత్ పాలనకు లభించింది. ప్రజల్లో ఒక విభాగం సానుకూల దృక్పథం ఉన్నప్పటికీ, ఇంకా చాలా మంది ఆయన పాలనను ఆమోదించలేదు. రేవంత్ రెడ్డి యువ నాయకుడిగా, డైనమిక్ నాయకత్వ శైలితో ప్రజలను ఆకర్షించారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు కొంత మద్దతు తెచ్చిపెట్టాయి. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, కుల గణన వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా వెనుకబడిన వర్గాల మద్దతు పొందే ప్రయత్నం చేస్తోంది. అయితే కేసీఆర్‌తో పోలిస్తే, రేవంత్ రెడ్డి పాలన ఇంకా కొత్తగా ఉంది, కాబట్టి ప్రజలు దీర్ఘకాలిక ఫలితాలను అంచనా వేయడానికి సమయం కావాలి. ఆర్థిక సవాళ్లు, వాగ్దానాల అమలులో జాప్యం వంటివి రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణంగా భావిస్తున్నారు.సర్వేలో కేసీఆర్‌కు 55.68% మరియు రేవంత్‌కు 28.40% ఓట్లు రావడం వెనుక రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలు కీలక పాత్ర పోషించాయి. తెలంగాణ ఉద్యమ నాయకుడిగా కేసీఆర్‌కు ఉన్న బలమైన గుర్తింపు ఇప్పటికీ ప్రజల మనసుల్లో ఉంది. రేవంత్ రెడ్డి ఈ స్థాయి భావోద్వేగ కనెక్షన్‌ను ఇంకా సృష్టించలేదు. కేసీఆర్ పాలన దీర్ఘకాలంగా (2014?2023) ఉండడం వల్ల, ఆయన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు సుపరిచితం. రేవంత్ పాలన ఇంకా పూర్తిగా స్థిరపడలేదు, దీని వల్ల ప్రజలు ఆయన పట్ల ఇంకా సంశయంతో ఉన్నారు. ఇటీవల కాంగ్రెస్ నిర్వహించిన ఒక సోషల్ మీడియా పోల్‌లో కూడా కేసీఆర్ పాలనకు 67% మద్దతు లభించిందని, రేవంత్‌కు తక్కువ మద్దతు లభించిందని సమాచారం. ఇది సర్వే ఫలితాలను బలపరుస్తుంది.

## మూసీనీ ముంచెత్తుతున్న వరద

హైదరాబాద్, ఆగస్టు 15, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు హిమాయత్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. గురువారం అధికారులు 9 గేట్లను ఎత్తి నీటిని వదలడంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. పరివాహక ప్రాంతాలను ముంచెత్తింది. వందలాది ఇళ్లు నీట మునిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వలిగొండ, నల్లగొండ, కోదాడ, నకిరేకల్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది.దీంతో పలు చోట్ల ప్రధాన రహదారులను మూసివేశారు. ఉస్మాన్ సాగర్ జలాశయంలోకి కూడా భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అలాగే నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం జలాశయం నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు 26 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో ఏడుపాయల వన దుర్గభవాని ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలెం వాగులో కొట్టుకుపోయి మహిళ మరణించింది.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందేశం



**రాజన్న సిరిసిల్ల జిల్లా , ఆగస్టు 15 ప్రజాబలం ప్రతినిధి**ప్రియమైన సోదర సోదరీమణులకు నమస్కారం ...

దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటితో 78 ఏండ్లు పూర్తి చేసుకొని 79వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాభినందనలు. దేశ స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను.

గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికాం. మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం.

ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసా గిస్తున్నది. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమవుతున్నామని జిల్లా ప్రజలకు తెలియజేయుచున్నాను. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను.

మహిళా సంఘాల నుంచి వ్యాపార రంగం వైపు..: ఇందిరా మహిళా శక్తిలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆద్వర్యంలో రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు జిల్లాలోని గ్రామ సంఘాల ద్వారా 23 ఫర్టిలైజర్ షాపులు ఏర్పాటు చేసి, ప్రారంభించడం జరిగింది. 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక "ఆత్మనిర్భర్ సంగతన్" జాతీయ అవార్డుకు రాష్ట్రం నుంచి ఇల్లంతకుంట మండలం ఆదర్శ మండల సమాఖ్య ఎంపిక చేయబడింది. ఢిల్లీలో కేంద్ర మంత్రి నుంచి అవార్డు అందుకున్నారు. యాసంగి 2024-25 సీజన్ కి గాను 189 కొనుగోలు కేంద్రాల్లో 33 వేల 972 రైతుల నుంచి రూ.469 కోట్ల 98 లక్షల విలువైన 20 లక్షల 25 వేల 800 క్వింటాళ్ళ వరి ధాన్యము రికార్డు స్థాయిలో కొనుగోలు చేయడం జరిగినది. గ్రామైఖ్య సంఘాలకు రూ.6 కోట్ల 48 లక్షల ఆదాయము చేకూరినది. మహిళా సభ్యులకు ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 5వేల 691 లక్ష్యానికిగాను ఇప్పటి దాకా 1 వెయ్యి 586 యూనిట్లను గుర్తించి 715 యూనిట్లను గ్రౌండింగ్ చేయడం జరిగినది. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్.హెచ్.జీ (టేలర్స్) ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లోని 32 వేల 269 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు కుట్టించడం జరిగింది. సంఘ సభ్యులకు రూ.24 లక్షల 20 వేల ఆదాయం చేకూరింది. రెండో జత యునిఫాంలు కుట్టించడం జరుగుతున్నది.

మహిళలకు పెట్రోల్ పంపు స్థాపన: గంభీరావుపేట మండలము లింగన్నపేటలో శ్రీ షిరిడి సాయి గ్రామైఖ్య సంఘం ద్వారా ఇటీవల పెట్రోల్ పంపు ప్రారంభించడం జరిగినది. అలాగే జిల్లా సమాఖ్య ద్వారా సిరిసిల్లలో మరో పెట్రోల్ పంపు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగినది. జిల్లాలోని 9 మండల సమాఖ్యలకు 9 ఆర్టీసీ బస్సులను ఇప్పించడం జరిగింది. ప్రతి నెలా 69 వేల 468 రూపాయలు ఆర్టీసీ ద్వారా మండల సమాఖ్యలకు ఆదాయం చేకూరడం జరుగుతున్నది. గ్రామ మహిళా సంఘాలకి 8 ఎకరాల భూమి గుర్తించి, రూ.7 కోట్ల 25 లక్షలతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగినది. చేయూత పింఛన్లు జిల్లాలో లక్ష 17 వేల 549 మంది పెన్షన్ దారులకు ప్రతి నెలా రూ.25 కోట్ల 88 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది. వన మహోత్సవం కింద 6 లక్షల 77 వేల లక్ష్యానికి గాను 5 లక్షల 50 వేల మొక్కలు నాటడం జరిగింది. 300 ఎకరాల్లో పండ్ల మొక్కలు నాటడం లక్ష్యం కాగా, 90 ఎకరాల్లో నాటడం జరిగింది. మెప్మా పరిధిలో.. 2025-26లో.. 248 స్వయం సహాయక సంఘాలకు రూ.34.49 కోట్ల విలువైన బ్యాంక్ లింకేజీల రుణాలు, 784 మంది సభ్యులకు స్త్రీ నిధి రుణాలలో రూ. 7.55 కోట్లు అందించడం జరిగింది. జిల్లాలో మొత్తం రూ.4 కోట్ల 48 లక్షలతో 283 వ్యక్తిగత యూనిట్లు (బేకరీలు, కిరాణా దుకాణాలు, బ్యూటీ పార్లర్లు, ఎరువుల విత్తన యూనిట్లు) రూ. 35 లక్షలతో ఐదు గ్రూప్ యూనిట్లు (ఫుడ్ క్యాంటీన్లు, క్యాటరింగ్, ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్లు) ఏర్పాటు చేయడం జరిగింది.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 27 కోట్లు జమ: సొంత ఇండ్లు ఉండాలనేది ప్రతి సామాన్యుడి జీవిత కల. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. పేదల సొంత ఇంటి కల సాకారానికి అనుమతి ఇచ్చి.. నిధులు మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తున్నది. అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణం నిమిత్తం లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాము. జిల్లాలో 12 వేల 623 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 7 వేల 927 ఇండ్లు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు, మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలకు 4వేల 696 ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మంజూరు చేసింది. ఇప్పటి వరకు 8వేల 927 ఇంటి నిర్మాణ ఉత్తర్వులు పంపిణీ చేయగా, 5 వేల 222 గృహాలకు లబ్ధిదారులు ముగ్గు పోయడం జరిగింది. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 27 కోట్లకు పైగా నేరుగా జమ చేసింది. జిల్లాలోని 11 మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు ఒక్కొకటి రూ. ఐదు లక్షల వ్యయంతో పూర్తి చేయడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కోనరావుపేట మండలం కొలనూర్ పరిధిలోని గొల్లపల్లిలో ఇటీవల ప్రారంభించడం జరిగింది.

వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా రాజన్న భక్తులకు వేగంగా, సులువుగా దర్శనం.. వసతి కల్పించేందుకు భారీగా నిధులు మంజూరు చేసి, శృంగేరి పీఠాధిపతులు, వాస్తు ఇతర పండితులు, వేములవాడ వాసులు, ప్రముఖుల సూచనలు, సలహాల మేరకు వేములవాడ ఆలయ విస్తరణ పనులకు కార్యాచరణ సిద్ధమవు తున్నది. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులకు రూ. 213 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఆలయ అభివృద్ధి పనులకు గౌరవ సీఎం, ఇతర మంత్రులు భూమి పూజ చేయగా, విస్తరణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. దీనిలో భాగంగా రూ. 35 కోట్ల 25 లక్షల అంచనాలతో అన్నదాన సత్రం నిర్మాణ పనులు ప్రారంభ దశలో ఉన్నాయి. శ్రీ బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు రూ. 10 కోట్ల నిధులతో శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ. 12 కోట్ల నిధులతో గుడి చెరువులో చేపట్టిన పనులు తుది దశకు చేరుకోవడం జరిగింది. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి క్రమంగా ఆదాయం సమకూరేందుకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు రూ. 25 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాజన్న ప్రధాన ఆలయంలో స్వామి వారికి నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతాయి. శ్రీ భీమేశ్వర ఆలయంలో రూ. 3 కోట్ల 44 లక్షలతో కళ్యాణ మండపం, హోమం, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు చేపట్టడం జరుగుతున్నది. గోశాలలో కోడెలను సంరక్షించేందుకు సకల వసతులతో గోశాలలను ఆధునీకరించడం జరుగుచున్నది. గోశాలలోని జీవాలకు పచ్చిగడ్డి సమస్య పరిష్కారానికి 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చిగడ్డి పెంచేందుకు చర్యలు ప్రారంభించడం జరిగింది. జీవాలకు నిత్యం పచ్చిగడ్డి అందుబాటులో ఉంటుంది.

నెరవేరనున్న దశాబ్దాల రోడ్డు కల: రాజన్న భక్తులు, వేములవాడ వాసుల దశాబ్దాల రహదారి విస్తరణ పనులు మొదలయ్యాయి. తిప్పాపూర్ బస్ స్టాండ్ నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం దాకా ప్రధాన రహదారి విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 47 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలో 80 ఫీట్ల మేర రోడ్డు నిర్మించేందుకు విస్తరణ పనులు ఇటీవల ప్రారంభించడం జరిగినది. వేములవాడ పట్టణ వాసులతోపాటుగా వివిధ ప్రదేశాల నుంచి వచ్చే భక్తులకు ట్రాఫిక్ తిప్పలు తప్పనున్నాయి. మూలవాగు బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుంది.

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళా శక్తి చీరలు : సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 64 లక్షల 70 వేల మందికి పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి దొరుకుతున్నది. సమగ్ర శిక్ష, వివిధ శాఖలకు 2025-26కు అవసరమైన స్కూల్ యూనిఫాం వస్త్రం ఆర్డర్ ను మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు 1 కోటి 12 లక్షల మీటర్లు కేటాయించడం జరిగినది. టెక్స్టైల్ పార్క్ లోని రాపియర్ మరమగ్గాలకు 52 లక్షల మీటర్ల ఆర్డర్లు ఇవ్వడం జరిగినది. నేతన్న పొదుపు పథకం కింద జిల్లాలోని 212 చేనేత, అనుబంధ కార్మికులను నమోదు చేయడం జరిగినది. కార్మికుల వాటా కింద రూ. 1 లక్ష 50 వేలు, ప్రభుత్వ వాటా కింద రూ. 3 లక్షలు ప్రతి నెలా జమ చేయడం జరుగుతున్నది. పథకం కాల పరిమితి 24 నెలలు. నేతన్న బీమా కింద 18 నుంచి 59 ఏండ్ల మధ్య వయసు వారు సాధారణ, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. ఐదు లక్షలు నామినీకి చెల్లించడం జరుగుతుంది. 51 మంది చేనేత కార్మికులకు బీమా చేయించడం జరిగింది. జిల్లాలో 5 వేల 137 మంది మరమగ్గాల, అనుబంధ కార్మికులకు బీమా చేయించడం జరిగింది. ఇప్పటిదాకా 77 మంది కార్మికులు మరణించగా, వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున రూ. 3 కోట్ల 85 లక్షలను నామిని బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది. నేతన్న భరోసా కింద జియో ట్యాగింగ్ అయిన మరమగ్గాల నుంచి నిర్ధేశ వస్త్ర ఉత్పత్తి ప్రమాణాల ఆధారంగా చేనేత కార్మికులకు ఏడాదికి గరిష్టంగా రూ. 18 వేలు, అనుబంధ కార్మికులకు రూ. 6 వేల వేతన సహాయం అందించడం జరుగుతుంది. జిల్లాలో 212 మంది కార్మికులను నమోదు చేయడం జరిగింది. జిల్లాలోని 6 చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ పథకం కింద ప్రతి ఏడాది రూ. 45 లక్షలు మంజూరు చేయడం జరుగు తున్నది. త్రిఫ్ట్ పథకం కింద జిల్లాలోని 4వేల 963 మంది మరమగ్గాల, అనుబంధ కార్మికులను నమోదు కావడం జరిగింది. రూ. 12 కోట్ల 40 లక్షలను ప్రభుత్వ వాటా కింద విడుదల చేయడం జరిగింది. మరమగ్గాల ఆసాములు, కార్మికులకు లబ్ది చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్ తో గౌరవ ముఖ్య మంత్రితో యారన్ డిపోను ప్రారంభించి, విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నది. ప్రభుత్వ వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ లకు 90 శాతం క్రెడిట్ ద్వారా యారన్ అందించడం జరుగుతున్నది.

అభయ హస్తం.. ఆరు గ్యారెంటీలు: మహాలక్ష్మీ గ్యారెంటీ పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అమలు చేస్తున్నాము. జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఆగస్ట్ 2025 వరకు 111 కోట్ల 38 లక్షల రూపాయల విలువైన 293 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేశారు. మహిళలు ఉత్సాహవంతంగా తమ విధి నిర్వహణకు, రాష్ట్రంలోని పుణ్య క్షేత్రాలు, పర్యాటక స్థలాలకు, బంధువులు, స్నేహితుల ఇండ్లకు ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా సేవలు అందించేందుకు సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డిపోలకు నూతనంగా 4 డీలక్స్, 1 ఎక్స్ ప్రెస్, 6 పల్లె వెలుగు బస్సులు కేటాయించడం జరిగింది. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు.. ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వ చొరవతో వేములవాడ నుంచి ముంబైకి సూపర్ లగ్జరీ ఏసీ బస్సును రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో వేములవాడలో ప్రారంభించడం జరిగింది. ఈ బస్సు ప్రతి రోజూ వేముల వాడ నుంచి ప్రయాణీకులకు సేవలు అందిస్తుంది. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 3 వేల 278 కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 11 కోట్ల 56 లక్షల రూపాయల సబ్సిడీ సొమ్ము జమ చేశాము.

గృహజ్యోతి పథకం మార్చి 2024 నుంచి ఆగస్ట్ 2025 వరకు మొత్తం 16 లక్షల 51 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 63 కోట్ల 30 లక్షల లబ్ది చేకూర్చాము. జిల్లాలో లో- వోల్టేజీని నివారించేందుకు ఈ ఏప్రిల్ నుంచి 53 నియంత్రికలు ఏర్పాటు చేశాము. ఈ ఏప్రిల్ నుండి 301 విద్యుత్ కనెక్షన్లు ఇవ్వటం జరిగింది. జిల్లాలోని గాలిపల్లి, రామన్నపల్లి, మద్దిమల్ల, కలెక్టరేట్ బై పాస్, మానువాడ, సిరిసిల్ల సుభాష్ నగర్, చందుర్తి మండలంలోని నర్సింగాపూర్, లింగంపేట, ఎన్గల్, కోనరావుపేట మండలం మల్కపేట, వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, వేములవాడ అర్బన్ మండలం రుద్రవరానికి 33/11 విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరై, వివిధ దశల్లో ఉన్నాయి.

నూతన రేషన్ కార్డుల జారీ: జిల్లాలో కొత్తగా 14 వేల 75 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. 30 వేల 376 మంది కుటుంబ సభ్యులు పేర్లు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగింది. అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం నిరంతరం జరుగుతుంది. జిల్లాలో ఆహార భద్రత పథకం కింద లక్ష 77 వేల 851 కుటుంబాలకు, 5 లక్షల 35 వేల 920 మందికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నది.

భూ సమస్యల పరిష్కార వేదిక .. భూ భారతి చట్టం.. ధరణి చట్టంతో ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించింది. అన్ని రకాల భూ సమస్యల పరిష్కారానికి ఒకే వేదికగా మారనున్నది. భూ సమస్యలు పరిష్కారంలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో ఉన్నది.

సహజ వనరుల సంరక్షణ..: జిల్లాలో మట్టి, ఇసుక అక్రమ రవాణా పై జిల్లా అధికార యంత్రాంగం ఉక్కు పాదం మోపుతున్నది. సహజ వనరుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అనుమతి లేకుండా తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వరుస దాడులు చేపట్టడం జరుగుతున్నది. అక్రమ రవాణా దారులు పై కేసులు నమోదు చేస్తూ.. పదుల సంఖ్యలో వాహనాలు సీజ్ చేసి, జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరుగుతుంది.

స్త్రీ, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ: జిల్లాలో 150 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరి గింది. జిల్లాలోని ఆయా మండలాల్లో ఇటీవల పలు భవనాలు ప్రారంభించడం జరిగింది. మిగతా భవనాలు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో బాలికల చదువును గుణాత్మకంగా అభివృద్ధి చేసి జాతీయస్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా 39 రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆన్ అకాడమీ సంస్థ ద్వారా 25 లక్షల రూపాయలతో ఐఐటీ ఫౌండేషన్, ఐఐటీ-జేఈఈ, నీట్-యూజీ మెడికల్ అడ్వాన్స్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 13 వేల 564 మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారు. ఈ కోర్సులతో పాటు సీవీ ఫౌండేషన్ ఎకనామిక్స్, జాతీయ న్యాయ సంస్థలలో ప్రవేశానికి నిర్వహించే క్లాస్ కు సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెట్టడం జరుగుతుంది. జిల్లాలోని బాలికల రక్షణ, సంరక్షణ కొరకు మండేపల్లిలో నూతనంగా బాల సదనం( బాలికలు) కొరకు 1.38 కోట్ల రూపాయల బడ్జెట్ తో నిర్మించుటకు గాను అనుమతి ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 38 లక్షలు బడ్జెట్ విడుదల చేయగా బేస్మెంట్ వరకు పని జరిగినది. జిల్లాలోని 115 మంది అనాథ/సెమీ అనాథ/ దీర్ఘకాలిక వ్యాధులకు గురైన తల్లిదండ్రుల యొక్క పిల్లలను గుర్తించి స్పాన్సర్ షిప్ (ఉపకార వేతనం) ద్వారా నెలకు రూ. 4వేల చొప్పున అందించడం జరుగుతుంది. జిల్లాలో 61 బాల్య వివాహాలను ఆపడం జరిగింది. ఆర్థిక స్వావలంబన పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో 14 యూనిట్స్ రూ. 7 లక్షల విలువైనవి, 2025-26 ఆర్థిక సంవత్సరంలో 17 యూనిట్స్ రూ. 11 లక్షల విలువైనవి ఎంపిక కొరకు సిద్ధంగా ఉన్నాయి. అర్హులైన దివ్యాంగులను గుర్తించి 675 పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. తల్లిదండ్రుల పోషణ-సంక్షేమ చట్టం - 2007 అమలులో భాగంగా జిల్లా స్థాయిలో వయోవృద్ధుల టోల్ ఫ్రీ నెంబరు 14567 ద్వారా (120) కేసులు నమోదు కాగా, అందులో (103) కేసులు/సమస్యలు పరిష్కరించడం జరిగింది. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్)లో 24 మంది దివ్యాంగులకు ఉపాధి కల్పించడం జరిగినది. విజయవంతంగా కొనసాగుతున్నది.

వ్యవసాయ శాఖ: వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు.. సాగులో నూతన పద్ధతులు, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో 393 మంది రైతుల కుటుంబాలకు 18 కోట్ల రూపాయలు భీమా కింద పంపిణీ చేశాము. రైతు భరోసా కింద 1 లక్ష 26వేల 278 మంది రైతులకు.. 149 కోట్ల 27లక్షల రూపాయలు పంపిణీ చేశాము. 47 వేల 977 మంది రైతులకు 381 కోట్ల 45లక్షల రుణ మాఫీ చేశాము.

సాగుకు ఊపిరి.. వేగంగా పనులు : జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేయిస్తూ జలకళను ప్రభుత్వం నెరవేరుస్తున్నది. కోనరావుపేట మండలం మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజ్-9 కుడి కాలువ ద్వారా నీటిని ఇటీవల విడుదల చేశాము. వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందుతుంది. మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేయడం జరిగింది. మల్కపేట మెయిన్ కెనాల్ కు 250 క్యూసెక్కులు విడుదల చేయడం జరిగింది. 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుంది. మల్కపేట జలాశయం నుంచి సిరిసిల్ల నియోజక వర్గంలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగసముద్రం వరకు వెళ్లే గ్రావిటీ కాలువ పనులను పూర్తి చేసి, యాసంగిలో ఎండిపోయే ప్రమాదం ఉన్న ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, అల్మా స్పూర్, కిష్టునాయక్ తండా, రాజన్నపేట, గొల్లపల్లి, దేవునిగుట్ట తండా, బాకూర్పల్లి తండా, తిమ్మాపూర్ గ్రామాలకు సుమారు 7 వేల ఎకరాలకు సాగునీటిని ఇవ్వడం జరిగినది. జిల్లా పరిధిలోని ప్రధాన ప్రాజెక్ట్ లను త్వరితగతిన పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇటీవల కలిసి విన్నవించడం జరిగింది.

త్వరితగతిన రుద్రంగి, మల్రిపల్లి చెరువు పనులు: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజీ-2 ఫేస్-1లోని రుద్రంగి చెరువు (కలికోట సూరమ్మ చెరువు)యొక్క సామర్ధ్యాన్ని 155 %ఎమ్.%ఎఫ్.% నుంచి 450 %ఎమ్.%ఎఫ్.% అలాగే మల్రిపల్లి చెరువు నీటి నిల్వ సామర్ధ్యాన్ని 8.90 %ఎమ్.%ఎఫ్.% నుంచి 70.21 %ఎమ్.%ఎఫ్.% పెంచే లక్ష్యాలకు అనుగుణంగా నిర్దేశ సమయంలో పూర్తి చేసేందుకు పనులు శరవేగంతో కొనసాగుతున్నాయి. రుద్రంగి చెరువు అలుగు నిర్మాణ పనులు పూర్తి కాగా, మట్టి కట్ట, తూముల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. మల్రిపల్లి చెరువు కట్ట నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. కలికోట సూరమ్మ చెరువు, నాగారం చెరువు దాని సంబంధిత కాల్వల క్రింద 43 వేల 100 ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీస్, పిల్ల కాలువల సర్వే పనులు పూర్తయినవి. భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నవి. దీని ద్వారా జిల్లాలోని 4 వేల 200 ఎకరాలు ఆయకట్టు సాగులోకి వచ్చును. లచ్చపేట రిజర్వాయర్ కు వచ్చే కాలువ పనులు ససుగుల వద్ద ప్రారంభం అయ్యాయి. అలాగే కొడిమ్యాల, పోతారం, సూరంపేట, లచ్చపేట, కొత్త చెరువు కెనాల్ o450, సంబంధిత కాల్వల క్రింద గల 58 వేల 800 ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు డిస్ట్రిబ్యూటరీస్, పిల్ల కాల్వల నిర్మాణము పురోగతిలో ఉన్నవి. పూర్తి అయిన తరువాత జిల్లాలో 40 వేల 285 ఎకరాలు సాగులోకి వచ్చును. అంతే కాకుండా రూ. 63.36 కోట్ల మిగిలిన పనుల అంచనాలకు మంజూరు ఇస్తూ, కొత్తగా టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు అనుమతి లభించింది. మిగిలిన పనులు చేపట్టేందుకు అవసరమైన భూమిని సేకరించే పనులు పురోగతిలో ఉన్నవి. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల హామీ ఇచ్చారు.

ఎగువ మానేరు కింద .. గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లో 13 వేల 85 ఎకరాల ఆయకట్టు సాగు అవుతున్నది. మల్లన్న సాగర్ నుంచి కూడ్లేరు వాగు గ్రావిటీ ద్వారా 50 కిమీ ప్రయాణించి 25 రోజుల్లో ఎగువ మానేరు మధ్య తరహా ప్రాజెక్ట్ మార్చి-2025లో 0.5 టీఎంసీ రబీ సీజన్ కోసం నింపడం జరిగినది. రబీ 2024-25 సంవత్సరంలో 1.50 టీఎంసీ నీటి లభ్యత ద్వారా 10 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు విడుదల చేయడమైనది. ప్రస్తుతము 1 టీఎంసీ నీటి లభ్యత ఉన్నది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజ్ -9 ద్వారా అప్పర్ మానేరును నింపే అనుసంధానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నవి.

విద్యాశాఖ: వేములవాడలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పేద బడుగు, బలహీనవర్గాల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి రానుంది. ఈ-రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ 25 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకురానున్నాము. విద్యార్థులు, ఉపాధ్యాయులకు రెసిడెన్షి యల్ కాంప్లెక్స్ ఆవరణలో వసతి ఏర్పాటు చేయనున్నాము. సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యాబోధన చేసేందుకు అనుగుణంగా పాఠశాలలను డిజైన్ చేయిస్తుంది ప్రభుత్వం. అన్ని అధునాతన వసతులు కల్పించ నున్నది. జిల్లాలోని 486 ప్రభుత్వ పాఠశాలల్లో ఐసీటీ ల్యాబ్ సౌకర్యం కల్పిస్తూ డిజిటల్ మాధ్యమంలో బోధనను అంది స్తున్నది. ఈ విద్యాబోధన ద్వారా 38 వేలమంది విద్యార్థులు లబ్దిపొందుతున్నారు. రుద్రంగి మండల కేంద్రంలో రూ. 42 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేయడం జరిగింది. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి వద్ద అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభంకాగా, ఆరు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ మొదలైనది. అగ్రహారం డిగ్రీ కళాశాలలో రూ. 10 కోట్లతో మహిళా వసతి గృహం పనులు మొదలయ్యాయి.

మెస్, కాస్మోటిక్ చార్జీలు మూడింతలు పెంపు.. ప్రీ మెట్రిక్ 3 నుంచి 7వ తరగతి విద్యార్థుల భోజన ఖర్చులు రూ.950 నుంచి రూ.1330.. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ. 1100 నుంచి రూ.1540, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ.1500 నుంచి రూ.2100 వరకు పెంచి, నిధులు మంజూరు చేయడం జరుగుతున్నది. ప్రీ మెట్రిక్ బాలికలకు సబ్బుల ఖర్చుల రూ.55 నుంచి రూ.175 అలాగే 8 నుంచి 10 తరగతి వరకు రూ.75 నుంచి రూ.275, బాలురకు హెయిర్ కటింగ్ చార్జెస్ తో కలిపి 3 నుంచి 7 తరగతి వరకు రూ.62 నుంచి రూ.150, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200 పెంచి, మంజూరు చేయడం జరుగుతున్నది. హాస్టల్ లోని పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కింద ఒక్కో విద్యార్థికి పాకెట్ మనీ కింద ప్రతి నెలా రూ. 500 బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతున్నది. ఇంటర్ మీడియట్ విద్య : జిల్లాలో 42 ప్రభుత్వ, రెసిడెన్షియల్ జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలలు, ఆరు ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇంటర్ ప్రథమ, సెకండియర్ విద్యార్థులు మొత్తం 7వేల 664 మంది చదువుతున్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలల్లో రూ.1 కోటి 81 లక్షలతో మరమ్మత్తులు, వసతుల కల్పన, ఫర్నీచర్ కొనుగోలుకు నిధులు మంజూరు అయ్యాయి. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. కళాశాలల్లో ఎప్ సెట్ / నీట్/ జేఈఈ శిక్షణ తరగతులు నిర్వహించబడుచున్నవి.

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ: జిల్లాలోని ఆయా గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధుల కింద 730 పనులకు రూ. 50 కోట్ల 29 లక్షల రూపాయలు మంజూరు కాగా, 443 పనులు పూర్తి చేయబడినవి. మిగతా పనులు పురోగతిలో ఉన్నాయి. గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల ఏర్పాటు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్, ఎస్.డీ.ఎఫ్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, సాండ్ ఫండ్ కింద 192 (గ్రామ పంచాయతీ, ఇందిరా మహిళా శక్తి, సామాజిక, అంబేద్కర్, పాలశీతలీకరణ కేంద్రాల భవనాల నిర్మాణాలకు) రూ. 17 కోట్ల 38 లక్షలు మంజూరు అయ్యాయి.

జాతీయ ఆరోగ్య మిషన్ కింద 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనులకు రూ. 4 కోట్ల 45 లక్షల పనులు, 16 ఉప కేంద్రాల నిర్మాణానికి రూ. 3కోట్ల 20 లక్షలు మంజూరు అయ్యాయి. రెండు పూర్తి కాగా, ఒకటి పురోగతిలో ఉంది. రూ. 3 కోట్ల 20 లక్షలతో 16 ఉప కేంద్రాల నిర్మాణాలు మంజూరు కాగా, నాలుగు పూర్తి అయ్యాయి. మిగితావి పురోగతిలో ఉన్నాయి. సీ.ఆర్.ఆర్, ఎం.ఆర్.ఆర్ ఇతర నిధులు మొత్తం రూ. 53 కోట్ల 72 లక్షలతో 187 రోడ్ల నిర్మాణం, టెండర్ దశల్లో ఉన్నాయి. గతంలో వేసిన బీటీ రోడ్ల మరమ్మత్తు మరియు పునర్నిర్మాణ పనులను ఎం.ఆర్.ఆర్ గ్రాంటు క్రింద 13 పనులకు రూ. 14 కోట్ల..91 లక్షలు మంజూరుకాగా, ఇట్టి పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో పీ.ఎం.జీఎస్.వై నిధుల ద్వారా 4 వంతెనలు, 12 రహదారుల నిర్మాణానికి రూ. 60 కోట్ల 8 లక్షలు మంజూరు అయ్యాయి. 4 పనులు పూర్తి కాగా, మిగితావి అభివృద్ధి దశలో ఉన్నాయి.

రహదారులు %ు% భవనాల శాఖ: జిల్లాలో మానాల - మిగతా 6 లో

## జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు ఉదయం 08:30 గంటలకు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతం ఆలపించారు,ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మాతృభూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి సాధించిన ఈ స్వాతంత్ర్య భారత్ నేడు 78 వసంతాలను పూర్తి చేసుకుందని అన్నారు. ఈ సందర్భంలో ఆ మహనీయులను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని గుర్తుచేశారు. బానిస సంకెళ్ళను తెంచుకొని సాధించుకున్న ఈ స్వాతంత్ర్య భారత రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని, భారతదేశం శత్రు దేశాలచే చుట్టుముట్టబడి ఉన్న దేశాల నుండి, అంతర్గత శత్రువుల ముప్పుల నుండి దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని, పోలీసులుగా మన పాత్ర అత్యంత కీలకమని అన్నారు,స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు మన విధులు, సమాజానికి అందించాల్సిన సేవలను గుర్తు చేసే వేడుకలని, భిన్న భాషలు, జాతులు, మతాల సమ్మిళితం మన భారతదేశం అని, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలున్న వ్యక్తులు మరియు సమూహాల మధ్య సామరస్యం, ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలియజేశారు. భారతీయులుగా పుట్టినందుకు ప్రతి ఒక్కరం గర్వపడాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా మన విధులను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తే సరిహద్దుల్లో సేవలందిస్తున్న సైనికుల త్యాగాలకు సమానంగా మన సేవలు నిలుస్తాయని గుర్తుచేశారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అదే ధృఢసంకల్పంతో తమ కర్తవ్యాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారు ఇ. కళ్యాణి, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎఆర్. డి.యస్.పి ఎ.నరేందర్, యస్.బి. ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి ఆర్.ఐ. లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, యస్.బి.,డి.సి.ఆర్.బి. యస్.ఐ. లు, డి.పి.ఒ సూపరింటెండెంట్ లు అశోక్, మోహనప్ప, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవ పతకం:
శ్రీ కే. అంజిరెడ్డి ఎస్ఐ డిసిఆర్.బి
పి. సుదర్శన్ హెడ్ కానిస్టేబుల్

సేవా పథకం:
వి.శివకుమార్ ఇన్స్పెక్టర్
వై.బక్కయ్య ఎస్ఐ
బి.విశ్వనాథం ఎస్ఐ
ఎ.యాదగిరి ఏ ఎస్ఐ
కె. నాందేవ్ ఎఆర్. ఎస్ఐ
యం. ధర్మ ఎఆర్. ఎస్ఐ
యం. లక్ష్మన్ ఎఆర్. ఎస్ఐ
సయ్యద్ అబ్దుల్ నయీం ఎఆర్. ఎస్ఐ
ఎ.భాగ్యం గౌడ్ ఎఆర్. ఎస్ఐ
వి.సుదర్శన్ హెడ్ కానిస్టేబుల్
అబ్దుల్ రఫీక్ హెడ్ కానిస్టేబుల్
సీహెచ్ సాయిలు హెడ్ కానిస్టేబుల్
వి.శంకర్ హెడ్ కానిస్టేబుల్
అబ్దుల్ భారి కానిస్టేబుల్

జిల్లా ఆయుధాగారంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు:
సంగారెడ్డి జిల్లా ఆయుధాగారంలో ఎఆర్. డి.యస్.పి. నరేందర్ గారు జాతీయ జండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, రామరావ్, డానియెల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు...





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంగారెడ్డిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పేద బలహీన బడుగు వర్గాలు సుభిక్షంగా ఉండాలని ఆనాడు తెలంగాణను సాధించుకున్నాం సాధించుకున్న తెలంగాణలో పదేళ్లు కెసిఆర్ సుపరిపాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలిచింది మాయమాటలతో నమ్మించి అలవికాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే బాగు చేస్తమని ఉత్తర ప్రగల్బాలుపలికి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అందరూ, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు,ఇప్పటికైన సోహితో కళ్ళు తెరిచి మంచి సుపరిపాలన అందించాలి,కేసీఆర్ పై విమర్శలు మానుకొని పాలన మీద దృష్టి పెట్టాలని సూచించారు,కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు అక్కిమ్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, పెరమళ్ళ నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండు, డా శ్రీహరి, విఠల్, మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు ఖాజా ఖాన్, ఎర్రోళ్ల చిన్న, అశ్విన్, యువ నాయకులు వాజిత్, పరుశు రాం, గొల్ల ఆంజనేయులు, మున్నూరు ఆంజనేయులు, నాసిప్, ముజీప్, రాధాకృష్ణ, వెంకన్న, అసద్, అంజద్, అఖిల్ , లాహిక్, రాజు, ముక్తార్, అఖిల్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు..

## బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి ఇండియన పోలీస్ మెడల్..



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు15:**సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారతప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, శాంతిభద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్కు ఎంపికచేసింది. అయన గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.
ఆయన 1991 బ్యాచ్ కి చెందినవారు. ఖమ్మం జిల్లా లోని కూనిజర్ల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐగా మొదటి పోస్టింగ్ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంతాల్లో వివిధ హెూదాల్లో పనిచేశారు. 2017 లో పదోన్నతిపై డీఎస్పీగా విధులు నిర్వహించారు. 1999 లో సేవ పతకం, 2013 లో ఉత్తమ సేవా పతకంతో పాటు 2020 లో మహెూనత సేవ పతకాన్ని అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ కు వచ్చారు. బాలానగర్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాటినుంచి శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు.
ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉన్నతా అధికారుల ఆదేశాలు, సూచనలతో శాంతిభద్రతలను కాపాడేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. అవార్డు రావడంపై బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సందేశం

**తరువాయి**

రహదారులు %ఽ% భవనాల శాఖ: జిల్లాలో మానాల – మద్రిమద్ల రహదారిపై కిలోమీటరు 5/0 నుంచి 9/150 వరకు (బీటీ రోడ్డు) రూ. 10 కోట్ల నిధులతో నిర్మాణం జరుగుతుంది. దీంతో గిరిజన గ్రామాలు అభివృద్ధి మార్గంలో నడిచే దిశగా ఒక కీలక అడుగుపడుతుంది. 18 వంతెనలు పనులు మొదలు పెట్టి 13 పనులు పూర్తి చేయడం జరిగినది. మిగితావి పురో గతిలో ఉన్నవి. వేములవాడ– సిరికొండ రహదారిపై కిలోమీటర్ (7/4–6) వద్ద రూ.10 కోట్లతో వంతెన నిర్మాణం పూర్తి అయింది. జవారిపేట– నర్సక్కపేట రహదారిపై కిలోమీటర్ (1/2 –4) వద్ద రూ.75 లక్షలతో వంతెన నిర్మాణం పూర్తి అయింది. వేములవాడ– కోరుట్ల రహదారి పై కిలోమీటర్ (7/0 –2) రూ. 2 కోట్లతో వంతెన నిర్మాణం పూర్తి అయింది. పెద్దమ్మ స్టేజ్ %–% లింగన్నపేట రహదారి మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టబడినది. వేగంగా పనులు కొనసాగుతున్నాయి. సిరిసిల్లలో కోర్టు భవనముల సముదాయము (10ం2) నిర్మాణానికి రూ. 81 కోట్లు మంజూరు అయ్యాయి. ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ దశలో ఉన్నది. ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహముల నిర్మాణానికి రూ. 166 కోట్లు మంజూరు కాగా, వాటి నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయి. చందుర్తి– మోత్కురావుపేట రహదారి నిర్మాణానికి అటవీ శాఖతోపాటు అన్ని శాఖాల అనుమతులు లభించాయి. 3.5 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 7 కోట్ల 50 లక్షల నిధులు రాగా, అదనంగా మరో రూ. 30 కోట్ల 50 లక్షల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించగా, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుంది.

వైద్య ఆరోగ్య శాఖ : తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నది. ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కొనసాగిస్తున్నది. ఆరోగ్య శ్రీ పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచింది. డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి ఆగస్ట్ 2025 వరకు 22 వేల 800 రోగులు రూ. 59 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందారు. వేములవాడ ఏరియా ఆసుపత్రి నందు ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 581 ప్రసవాలను విజయవంతంగా నిర్వహించాము. ఏరియా ఆసుపత్రి నందు 2డి ఎకో సేవలను ప్రారంభించాము. 10 బెడ్లతో పాలేటివ్ కేర్ విభాగం ఏర్పాటు చేసి.. చివరి దశలో ఉన్న రోగులకు వైద్య సహాయం అందిచడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వ కాయకల్ప అవార్డ్ కు వేములవాడ ఏరియా ఆసుపత్రి ఎంపిక అయింది. 5 పడకల డయాలసిస్ సెంటర్ ద్వారా కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు సేవలు అందించడం జరుగుతున్నది. నవజాత శిశువుల కోసం 4 ఫోటో థెరపి యూనిట్లు ఏర్పాటు చేశాము. పెద్దలింగాపూర్, పోతుగల్ లో కొత్త ఆరోగ్య భవనాలు ప్రారంభించడం జరిగినది. వీర్నపల్లిలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. రుద్రంగిలో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. వేములవాడ మండల శాత్రాజుపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో ఈ ఏడాది ఇప్పటి దాకా ఆగస్ట్ 2024 నుంచి జూలై 2025 దాకా 2 వేల 178 ప్రసవాలు చేయడం జరిగింది. 10 పడకల డయాలసిస్ సెంటర్ ద్వారా 96 మంది కిడ్నీ ఫెయిల్యూర్ రోగులు సేవలు పొందుతున్నారు. నవ జాత శిశువుల కోసం 10 ఫోటో థెరపి యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటిదాకా 4 వేల 795 చెక్కుల ద్వారా రూ.16 కోట్ల 85 లక్షలు, అలాగే 275 ఎల్ఓసీల ద్వారా రూ. 5 కోట్ల సాయం అందజేయడం జరిగింది.

వేములవాడ మున్సిపాలిటీ: వేములవాడ పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రూ. 4 కోట్ల 20 లక్షలు మంజూరు అయ్యాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ పరిసరాలు, పట్టణంలో వర్షం నీరు ముంచెత్తకుండా రూ. 3 కోట్ల నిధులతో పైప్ లైన్ నిర్మించడం జరుగుతున్నది. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు సామాగ్రి విక్రయించే వీధి వ్యాపారుల కోసం రూ. 56 లక్షలతో షెడ్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నవి. రూ. 6 కోట్లతో వేములవాడ పట్టణ ప్రజల సౌకర్యార్థం మురుగునీరు మూలవాగు, గుడి చెరువులో కలువకుండా ప్రత్యేక కార్యాచరణతో డైవర్షన్ పనులు మొదలై.. పురోగతిలో ఉన్నాయి.

సిరిసిల్ల మున్సిపాలిటీ: రూ. 3 కోట్ల 10 లక్షలతో రగుడు జంక్షన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ. 50 లక్షలతో వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగింది. రూ. 15 కోట్లతో సిరిసిల్ల కొత్త చెరువు మత్తడి నుంచి శ్రీనగర్ కాలనీ, బై పాస్ రోడ్డు మీదుగా వరద కాలువ నిర్మాణానికి, అలాగే రూ. 2 కోట్ల 50 లక్షలతో సిరిసిల్ల పాత బస్టాండ్ లోని సంజీవయ్య కమాన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అమృత్ 2.0 కింద రూ. 104 కోట్లతో నూతన నీటి ట్యాంకులు, పైప్ లైన్ల పనులు, నల్లా కనెక్షన్ పనులు జరుగుచున్నవి.

ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ: 2024–25 ఆర్థిక సంవత్సరము వరకు 726 రైతులతో 2వేల188 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటించడం జరిగింది. 2025–26 ఆర్థిక సంవత్సరమునకు 2 వేల ఎకరాల్లో మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించబడినది. ఇప్పటి వరకు 51 రైతులతో 112 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటించడం జరిగింది. ఆయిల్ పామ్, ఉద్యాన పంటల సాగు కొరకు 300 ఎకరాలకు బిందు సేద్య పరికరాలు, 148.00 ఎకరాలకు తుంపర సేద్య పరికరాలు ఇవ్వడం జరిగింది.

యువజన క్రీడల శాఖ: సిరిసిల్లలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ఐదెకరాల స్థలం మానేరు వద్ద బతుకమ్మ ఘాట్ సమీపంలో కేటాయించబడినది. అలాగే చందుర్తి మండలం మూడపల్లిలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ఆరెకరాల స్థలం కేటాయించబడినది. సిరిసిల్ల, వేములవాడ మండలం చంద్రగిరిలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు రెండుకరాల స్థలం కేటాయించబడినది. ప్రతిపాదనలను రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ, హైదరాబాద్ వారికి సమర్పించ బడినది. జిల్లాలో క్రీడాకారులకు మే నెలలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగింది.

పరిశ్రమల శాఖ: టీ.ఎస్.ఐ.పాస్. విధానంలో 19 కోట్ల రూపాయల పెట్టుబడితో 27 పరిశ్రమలు స్థాపించ బడ్డాయి. 249 మందికి ఉపాధి కల్పించడం జరిగింది. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం ద్వారా రూ. 132 కోట్ల మార్జిన్ మనీతో వివిధ బ్యాంకుల ద్వారా 34 యూనిట్లు మంజూరు చేయబడి, స్థాపించబడ్డాయి.

బ్యాంక్ రుణాలు : జిల్లాలోని అన్ని బ్యాంక్ ల ద్వారా వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. వెయ్యి 940 కోట్ల లక్ష్యం కాగా, రూ. వెయ్యి 821 కోట్లు పంపిణీ చేయడం జరిగింది. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ లకు రూ. 559 కోట్ల లక్ష్యం కాగా, రూ. 331 కోట్ల రుణాలు పంపిణి చేయడం జరిగింది.

పశు సంవర్ధక శాఖ: జిల్లాలోని 94వేల 500 పశువులకు గాలికుంటు, ముద్ద చర్మ వ్యాధి, నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. కృత్రిమ గర్భధారణ కింద 3 వేల 560 పశు వులకు గర్భధారణ చేయగా, 1 వెయ్యి 126 దూడలు జన్మించాయి. శ్రీ రాజ రాజేశ్వర ఆలయానికి సంబంధించిన గోశాలల్లో కోడెలకు మెరుగైన సేవలు, వైద్యం అందించేందుకు ఇటీవల పశు వైద్యులు, సిబ్బంది, సహాయకులను నియమించడం జరిగింది.

మిషన్ భగీరథ: జిల్లా పరిధిలోని లక్ష 6వేల 826 గ్రామీణ ఆవాసాలకు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలకు కూడా రోజు తాగునీటి సరఫరా జరుగుతున్నది. 2024–25 ఆర్థిక సంవత్సరం రూ.2 కోట్ల 71 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో 148 పనులు మంజూరు అయ్యాయి. ఇందులో 101 పూర్తి కాగా, మిగితావి పురోగతిలో ఉన్నాయి. రూ. 66 లక్షల డిస్ట్రిక్ట్ సాండ్ ఫండ్ నిధులతో 37 పనులు మొదలు పెట్టగా, 33 పూర్తి అయ్యాయి. మిగితావి పురోగతిలో ఉన్నాయి.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు: జిల్లాలో ప్రభుత్వ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో మొత్తం 46 వేల 655 మంది విద్యార్థులకు సన్న బియ్యంతో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నాము. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు, అలాగే ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ అందజేయడం జరుగుతున్నది.

స్థానిక సంస్థలలో...విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్– 1 లో 15, గ్రూప్ –2 లో 18, గ్రూప్ –3 లో 26 కులాలను చేర్చాం. యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.

శాంతిభద్రతల పరిరక్షణ: శాంతిభద్రతల నిర్వహణ సమర్థవంతంగా జరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమ వుతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పించింది. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు మాదక ద్రవ్యాల, ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయము. జిల్లాలో నేరాల నియంత్రణ, నేరస్తుల ఆచూకీ సేకరణకు, రోడ్డు ప్రమాదాల నివారణ వాటి కారణాలు తెలుసుకునేందుకు జిల్లాలోని పలుచోట్ల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. వీర్నపల్లిలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగింది.

2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ %–% 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం.

జిల్లాలో వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నాము. నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంతో పాటు వాటి విజయవంతానికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తున్న జిల్లా అధికారులు, పోలీస్ అధికా రులు, న్యాయ అధికారులు, సిబ్బందికి మరియు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. దేశ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మీఅందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను.

## స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ స్వాభిమాన పరిషత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

హైదరాబాద్ ఆగష్టు 15 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ స్వాభిమాన పరిషత్ ఆధ్వర్యంలో(మలక్పేట్) సైదాబాద్ లో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన వారిని గుర్తుచేస్తూ అలాగే దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారికోసం ఈ రక్తదాన శిబిరాన్ని అంకితం చేస్తున్నట్లు స్వాభిమాన పరిషత్ కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ తెలిపారు. స్వాభిమాన పరిషత్ ఆధ్వర్యం లో గత 20 సంవత్సరాలుగా పార్టీ లకు అతీతంగా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేటికీ స్వాతంత్ర సిద్ధించి 79 సంవత్సరాలు కాస్తున్నప్పటికీ దేశంలో యువత ఆశించిన మేరకు ముందుకు వెళ్ళకుండా పెడదారిన పట్టి చెడు మార్గాలలో పయనిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువతకు దిశా నిర్దేశం చేసారు.దేశాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యువతపై ఎంతైనా ఉందని, డ్రగ్స్ పొగాకు మందు వంటి వ్యసనాల బారిన పడకుండా యువత చెడు మార్గంలో పయనించకుండా చూడవలసిన భాధ్యత సమాజం పై ఉందన్నారు., నేను రాష్ట్రంలో మత్తు పదార్థాల నిషేధం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమం లో రాజకీయవేతలు.. తీగల కృష్ణారెడ్డి ,మాజీ మంత్రి శ్రీకృష్ణ యాదవ్, ఓబి అధ్యక్షులు అంజాదుల్లా ఖాన్ ,తెలంగాణ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ అధ్యక్షులు ఆర్ నవీన్ కుమార్, తెలంగాణ స్వామి కో కన్వీనర్ ఎస్ నర్సింగ్ రావు,స్తానిక కార్పొరేటర్ అరుణ, ప్రమోద్ ,ఓభీఖా నాయకులు తో పాటు నవ యువత పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



## జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 15** జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మందమర్రిలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జనసేన పార్టీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ మాయా రమేష్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, స్వతంత్రం, సౌభ్రాతృత్వాలకు మన దేశం చిరునామా అని అన్నారు. నేటి మన ఈ స్వాతంత్ర్య సంబురం.. ఎందరో వీరుల బలిదానమని మరెందరో నేతల త్యాగఫలమన్నారు .స్వాతంత్ర్యోద్యమంలో అసువులు బాసిన వీరులను స్మరించుకుంటూ దేశ ప్రజలంతా స్వాతంత్ర సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలవల అశోక్, బొంకూరి గిరి, బొంకురి కిరణ్, అసది సురేశ్, మర్రి ఐలయ్య, కన్నూరి రాజేందర్, ఇజ్జురి సంతోష్, ఇప్ప వెంకటేష్, శివ, కళ్యాణ్, రాకేష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ

### స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి.





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.భారతదేశ మంతటా ఈ రోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు.స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు.పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై,శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు.ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు.ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్,స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఎ ఓ శ్రీనివాస్,సీఐ లు,ఎస్సై లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి,సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ ,సిపిఓ,ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 15 :** అగ్రి ఎంప్లాయ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఉత్కూర్ చౌరస్తా వద్ద అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు నంది తిరుపతి జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్రి అసోసియేషన్ అధ్యక్షుడు నంది తిరుపతి మాట్లాడుతూ...ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు.అనంతరం ఆర్.ఎమ్ గా ప్రమోషన్ పొందిన కూడెల్లి భీమేష్ ను సన్మానించి, స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు రామన్న,రమేష్,శంకర్,రవి, శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్,సభ్యులు ఎ.సుధాకర్,జీ సుధాకర్,పి తిరుపతి,సిహెచ్ వేణుగోపాల్,శ్రీనివాస్, కుమార్,సత్తిష్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో యూరియా కష్టాలు

మెదక్,ఆగస్టు 15, పంటల సాగు ప్రారంభం నుంచే రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల సహకార కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు ప్రతి రోజు భారీగా సంఖ్యలో బారులు తీరుతున్నారు.నంగునూరు మండలంలో గత వానాకాలంలో 25,878 ఎకరాల్లో సాగు చేయగా, అప్పట్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యింది. కానీ, ఈసారి 25,750 ఎకరాలకు సాగు అంచనా వేసి, 1800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయితే, ఇప్పటివరకు కేవలం 1100 మెట్రిక్ టన్నులు మాత్రమే నంగునూరు మండల కేంద్రానికి సరఫరా అయ్యింది.యూరియా సరఫరాలో ఎంత జాప్యం జరుగుతోందో స్పష్టమవుతోంది. రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించకుండా, నిబంధనలతో ఇబ్బందులకు గురిచేయడంపై రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.నంగునూరు మండలంలో రైతులు యూరియా కోసం పడుతున్న పాట్లు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. గతంలో యూరియా పంపిణీ ఇంతటి గందరగోళానికి దారితీయలేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. నాటి కేసీఆర్ ప్రభుత్వం రైతుల అవసరాలను గుర్తించి, యూరియాను నేరుగా ఇంటికే సరఫరా చేసేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీలో ప్రభుత్వం ఓటీపీ విధానం మాకు తలనొప్పిగా మారింది. బస్తాలు మాకు నేరుగా ఇవ్వకుండా, ఓటీపీ విధానం ద్వారా ఇస్తున్నారు. ఒక్కరికి సుమారు 20 నిమిషాల సమయం పడుతుంది. చాలా సందర్భాల్లో సర్వర్ పనిచేయకపోవడం వల్ల గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. ఓటిపి విధానం తక్షణమే రద్దు చేయాలి.

పిల్లి కలవ్వ, రైతు, కోనాయిపల్లి.

గడిచిన 10 సంవత్సరాలలో పొలం పనులు వదిలి ఎరువుల కోసం పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఏ ఇబ్బంది లేకుండా సకాలంలో యూరియా దొరికేది, అందుకే పంటలు కూడా మంచిగ పండేవి. యూరియా మస్తుగ దొరికేది. ఇప్పుడు ఎరువుల కోసం ఎంత తిరిగినా దొరకతలేవు. నాటి ప్రభుత్వం మంచిగ చేసేది, ఇప్పుడైతే మమ్మల్ని మస్తు బాధ పెడుతున్నారు.యూరియా దళారులకు చేరోద్దని ఉద్దేశంతో ఓటీపీ విధానం ప్రభుత్వం అమలు చేసింది. ఈసారి అగ్రికల్చర్ కి మాత్రమే 1800 మెట్రిక్ టన్నుల యూరియా నివేదిక పంపించాం. మండలంలో ప్రస్తుతానికి వరి 18,500 ఎకరాల్లో సాగు చేశారు.

## సంగారెడ్డి జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నాడు ఘనంగా దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు,ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు,అనంతరం జిల్లా ప్రగతి నివేదికను






ప్రజలకు చదివి వినిపించారు,వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,జిల్లా పంచాయతీ రాజ్, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ,డిఆర్ డివో,ఆరోగ్య సంబంధిత పథకాలు, పోలీస్ శాఖ, మున్సిపల్, రెవిన్యూ శాఖల శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు,పోలీస్ శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, మిషన్ భగీరథ, మెప్మా, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మంత్రి , టీ జి ఐ ఐ సి చైర్మెన్,జిల్లా కలెక్టర్ సందర్శించి వివరాలు తెలుసుకున్నారు,ఈ సందర్భంగా విద్యాశాఖ సంచార విజ్ఞాన ప్రయోగశాల వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే హోమ్ అఫైర్స్ విభాగం మొబైల్ ఫోరెన్సిక్స్ వ్యాన్, క్లూస్ టీమ్ వాహనాన్ని కూడా ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

### -అలరించిన చిన్నారుల నృత్యాలు
### -ఉత్తమ సేవలందిస్తున్న 11 మంది కార్మికులకు సత్కారం










**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 15:**79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్, మందమర్రి ఏరియా సేవ అధ్యక్షురాలు శ్రీమతి స్వరూప రాణి దేవేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా అందరికీ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

భారతీయులుగా మనం ఎంతో గర్వ పడే విధంగా నేడు భారతదేశం ప్రపంచ దేశాలలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది అని, మన సింగరేణి సంస్థ కూడా ఇంత వరకు అనేక ఒడిదుడుకులు అధిగమించి ఇప్పుడు స్థిరత్వం తో ముందుకు అడుగు వేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గత 11 సంవత్సరాల కాలంలో దేశంలోని ఇతర బొగ్గు కంపెనీల కన్నా మిన్నగా వృద్ధిని సాధిస్తూ మహారత్న కంపెనీలకు దీటుగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సర ఆరంభంలో మార్కెట్ మనకు అనుకూలముగా లేకపోయినప్పటికి అంతర్జాతీయ మార్కెట్ లో బొగ్గు ధర పెరగడం మనకు శుభసూచికం అన్నారు. బొగ్గుకు డిమాండ్ పెరగడం వల్ల మార్కెట్ లోని వినియోగదారుల దృష్టి సింగరేణి పై పడిందన్నారు. తద్వారా మన బొగ్గుకు డిమాండ్ పెరిగింది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. అనంతరం ఏరియాలోని 11 మంది ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు, వీరికి ప్రశంసా పత్రం మరియు బహుమతులు ఇచ్చి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా సింగరేణి హై స్కూల్ విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. డ్యూటీ నిర్వహణలో అందరూ నిబద్ధతతో వ్యవహరించి, తమ కర్తవ్యాన్ని సరిగా నిర్వహిస్తూ మన కన్న తల్లి " సింగరేణి మాత" పురోభివృద్ధికి అందరూ కృషి చేస్తూ మన మందమర్రి ఏరియాని లాభాల బాటలో నడపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఆశిస్తూ, మీ అందరికీ మరొకసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్ సివిల్ ఎస్.ఈ రాము, సీనియర్ పి.ఓ శంకర్, జి.ఎం కార్యాలయం సీనియర్ అధికారులు, యూనియన్‌నాయకులు,ఉద్యోగులు, పాల్గొన్నారు.

## కంది సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి/కంది మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థుల యొక్క క్రీడలు మరియు నృత్య ప్రదర్శనలకు బహుమతులు అందచేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా ప్రచారక్ సర్దార్ అలావత్ సింగ్ మాట్లాడుతూ సరస్వతి శిశు మందిర్ పిల్లలకు దేశం పట్ల,ధర్మం పట్ల భాద్యతతో కూడిన భావాలను నేర్పుతుందని భారత పౌరులుగా మన దేశం మరియు ధర్మం పట్ల అందరం నిబద్ధతతో ఉండాలని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ వెంకట రమణ,కోశాధికారి సురేష్, ప్రధానోపాధ్యాయురాలు మంజుల,విశ్రాంత ఉపాధ్యాయులు పండరయ్య, సభ్యులు రంజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 15:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వన్ టౌన్ ఏరియాలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బిజెపి సీనియర్ నాయకులు రామటెంకి దుర్గరాజు ఆధ్వర్యంలో బస్టాండ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకులు మార్త కుమారస్వామి, కోలేటి శివప్రసాద్ లు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు, పట్టణంలో జిల్లాపార్టీ ఆదేశానుసారము తిరంగ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురుమురు రమేష్, పందిళ్ళ శ్రీనివాస్, ఎటూరి రమేష్, రామ్ కిష్టయ్య, పిట్ట రాజమౌళి, సిహెచ్ చంద్రమౌళి, బూత్ అధ్యక్షులు నకిరే కొమ్ముల సంతోష్, సోండ్లఅశోక్, పైడిమల్ల అరుణ్ కుమార్, తుపాకుల శ్రీనివాస్, పారిపెల్లి శ్రీనివాస్, వంగల గణపతి, కనుకుంట్ల రాము, నాయకులు కొండ రాయలింగు, దేవి నరసయ్య, కొల్లూరు శివ, గోదారి రామ్, గాజుల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## కవిత భారతి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ పట్టణంలోని కవిత భారతి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మువ్వన్నెల జెండాను ఎగురవేసి, స్వాతంత్ర దినోత్సవ గురించి కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో కవితా భారతి అధ్యక్షుడు డాక్టర్ నర్సన్, ముఖ్య అతిథిగా కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఎల్లా పోశెట్టి, బ్రహ్మకుమారి రమాదేవి, బ్రహ్మకుమారి సరళ దేవి లను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ సమావేశంలో కవులు కాటిపల్లి రాజిరెడ్డి, ఆడెపు నారాయణ, జక్కని భూపతి, అద్దంకి రాజేందర్, గూడూరు దశరథం, డాక్టర్ వీరన్న, గుండెల్ని వంశీ, కృష్ణ, రాజశేఖర్, అడ్లగట్ట మోహన్, పాల్గొన్నారు అని కవితా భారతి ప్రధాన కార్యదర్శి మారుపాక కృష్ణ తెలియజేశారు.

## రాజన్న సేవలో దసరా సినిమా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దంపతులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి నీ శుక్రవారం రోజు దసరా తెలుగు చలనచిత్రం సినిమా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మంటపములో అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్ దంపతులను ఆశీర్వదించి, వారికి ఫోటో కాల్ సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ యాదవ్ శేష వస్త్రం కప్పి స్వామి వారి ప్రసాదం అందజేశారు. పత్రికా సమావేశంలో దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర హీరో నానితో ప్యారడైజ్ సినిమా చేస్తున్నానని, అది పూర్తి కాగానే మెగాస్టార్ చిరంజీవితో సినిమా ఉందన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సంవత్సరానికి రెండు సార్లు కుటుంబ సమేతంగా దర్శించుకుంటామని, స్వామి వారి ఆలయం అభివృద్ధి బాగా జరిగిందని, స్వామివారి దర్శనం చాలా బాగా జరిగింది అన్నారు.

## వేములవాడలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

### జెండాను ఆవిష్కరించిన అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని టీయూడబ్ల్యూజే హెచ్ -143 ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ జర్నలిస్టుల సమక్షంలో జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశభక్తితో జై జవాన్, జై కిసాన్, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లాక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫిక్ లు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవం అని కొనియాడారు. దేశం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశం కోసం పోరాడి అమరులైన లక్షలాదిమంది భారత అమరవీరులను స్మరించుకోవడం భారతదేశ పౌరులుగా మన అందరి బాధ్యతని పేర్కొన్నారు. మాతృభూమి విముక్తి కోసం, పోరాడిన మహనీయులు చిరస్మరణీయులని వారి అమరత్వాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్, టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, జితేందర్ రావు, సీనియర్ పాత్రికేయులు రసూల్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్, నేరెళ్ల కమలాకర్, చింతల తాడెం దేవరాజ్, దబ్బేటి ప్రవీణ్, షేక్ రియాజ్, విష్ణు, సాయి, శ్రీకాంత్, జింక శ్రీధర్, కోడం గంగాధర్, జబ్బర్, పంపరి నాగరాజ్, బండి హరీష్, హజార్, దేవరకొండ ప్రసాద్, నయీముద్దీన్, సంతోష్, ఇమ్రాన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముల త్యాగ ఫలితమేనని స్వాతంత్ర దినోత్సవం

### న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

సంగారెడ్డి ఆగష్టు 15 సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ నినాదాలు తెలియజేశారు. ఈ సందర్భంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్రం అనేది మహాత్ముల యొక్క స్వతంత్ర సమరయోధుల యొక్క త్యాగ ఫలితమేనని కొనియాడారు, ఇట్టి స్వాతంత్రాన్ని పౌరులందరూ, ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రశ్నించే తత్వంతో అవినీతిని అంతం చేసే దిశగా, ప్రాంతాలను అభివృద్ధి పరిచే దిశగా ప్రయాణం కొనసాగించాలని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ ,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ ,, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరన్న, కోల విజయ్, నాగేష్, అశోక్, బీసీ నాయకులు జావిద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రెస్ క్లబ్ నుండి స్వర్గీయ ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణానికి చెందిన, సిరిసిల్ల లో టీవీ9 రిపోర్టర్ గా విధులు నిర్వహించిన గర్దాస్ ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో దేశ స్వాతంత్ర దినోత్సవం రోజును పురస్కరించుకొని వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు గర్దాస్ ప్రసాద్ కుటుంబానికి 44 వేల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

ఈ సహాయాన్ని వేములవాడ టి యు డబ్ల్యూ జే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ నాయక్ పాషా, చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ ఆపద సమయంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడడం ప్రతి జర్నలిస్టు బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు జర్నలిస్టులు అందరూ సమైక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భాస్కర్ రెడ్డి పాశం, ప్రెస్ క్లబ్ కు అధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, విష్ణు, రియాజ్, పంపరి నాగరాజు, దేవరకొండ ప్రసాద్ లతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మిడ్ మానేర్ రిజర్వాయర్ లో ఎగిరిన మువ్వన్నెల జెండా.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మత్స్యకారులు తమ వృత్తిని ప్రతిబింబించేలా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం, చీర్లవంచ గ్రామ మత్స్యకారులు శ్రీ రాజరాజేశ్వరి మిడ్ మానేరు రిజర్వాయర్ నీటి మధ్యలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటుకున్నారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. మత్స్యకారుల దేశభక్తికి పలువురు అభినందనలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాకు జీవనధారమైన ఈ రిజర్వాయర్లో మువ్వన్నెల జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకుంటున్నామని మత్స్యకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి ప్రవీణ్, గంగు ఎల్లయ్య, గంగు ప్రశాంత్, ఆనంద్, రంగు శ్రీకాంత్, గంగు అజయ్, మామిళ్ల అశోక్, మామిళ్ల ఆకాష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మండల హమాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున భారతదేశ 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా, పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల హమాలి కార్మిక సంఘం కార్యాలయం ముందున సంఘం గౌరవ అధ్యక్షులు పోలాస నరేందర్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారు వ్యాపారం కోసం మన దేశానికి వచ్చి 200 సంవత్సరాలు మన దేశంలోనే తిష్ట వేసి, మన దేశాన్ని ఆక్రమించుకొని, మనను అష్ట కష్టాలు పెట్టి, మన శ్రమను దోచుకుని, మన దేశ సంపాదన బ్రిటిష్ దేశానికి తరలించుకుంటున్న సందర్భంగా, మన దేశ సంపాదన బ్రిటిష్ దేశానికి తరలించవద్దని, మన దేశంను విడిచి బ్రిటిష్ వాళ్ళు వెళ్లాలని ఎంతోమంది మహానుభావులు భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసి, అట్టి పోరాటంలో వారి ప్రాణాలను, భార్యా పిల్లలను, ఆస్తులను కోల్పోవడమే కాకుండా, చిత్రహింసలకు గురి అయినారని, సంవత్సరాల తరబడి జైళ్లలో మగ్గినారని, బ్రిటిష్ వారి లాఠీలకు, తూటాలకు ఎదురు నిలిచి 15 ఆగస్ట్ 1947 న మన దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టిన మహానుభావుల కృషిని, త్యాగాలను పోలాస నరేందర్ కొనియాడారు.

దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలర్పించిన మహనీయులకు హమాలి కార్మిక సంఘం ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను, ఆదర్శాలను, సిద్ధాంతాలను కొనసాగించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ, స్వాతంత్ర ఫలాలు, రాజ్యాంగ పలాలు జనాభా దామాషా ప్రకారం బడుగు, బలహీనవర్గాలకు, అట్టడుగు వర్గాల వారికి దారిద్య రేఖకు దిగువనున్న ఉన్న వారికి అందాలని, అప్పుడే స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలర్పించిన మహనీయుల కలలు, ఆశయాలు నెరవేరుతాయి అని నరేందర్ అన్నారు.

జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులతో పాటుగా హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు గజ్జల శేఖర్, ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య, సంఘం నాయకులు ముఖ్యర స్వామి, శంకర్, రాజయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్టు 15:**79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియా ఏఐటీయూసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ పాల్గొని జాతీయజెండా ను ఎగురవేశారు. అనంతరం సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటం కేవలం ఒక సాధారణ ఉద్యమం కాదని అలుపెరుగని పోరాటమన్నారు. అపారమైన త్యాగాలకు ప్రతీక. జాతిపిత మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంతో దేశాన్ని ఏకతాటిపై నడిపించారన్నారు. గాంధీజీ చూపించిన మార్గంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. అదే సమయంలో సుభాష్ చంద్రబోస్ వంటి నాయకులు సాయుధ పోరాటంలో బ్రిటిష్ వారికి వణుకు పుట్టించారన్నారు. భగత్ సింగ్. సుకుదేవ్ రాజు గురు వంటి యువ యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి యువతలో స్వతంత్ర కాంక్షను రగిలించారన్నారు. బ్రిటిష్ పాలకుల బానిసత్వం నుండి భారతదేశానికి విముక్తి కలిగించిన మహనీయులను కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా మన వంతు కృషిగా ఈ దేశాన్ని అగ్రగామి నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ సోమిశెట్టి రాజేశం, ట్రెజరర్ గుడి సుదర్శన్ రెడ్డి, ఏరియా నాయకులు పి. బాణయ్య, గోపతి సత్యనారాయణ, ములుకల వెంకటేశ్వర్లు, ఎగ్గేటి రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమార్, ప్రేమ్ లాల్ సిపిఐ నాయకులు రాయబారపు వెంకన్న, వెల్ది ప్రభాకర్తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఆగస్టు 15** వెస్ట్ మారేడ్ పల్లి లోని నివాసం కార్పొరేటర్ లు, పార్టీ నాయకులతో కలిసి జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

స్వీట్లు పంపిణీ చేసిన పార్టీ శ్రేణులు


దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేశారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసం వద్ద ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కుర్మ హేమలత, టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, లక్ష్మీపతి, ఏసూరి మహేష్, కిషోర్, శ్రీహరి, నరేందర్, శేఖర్, ఆంజనేయులు, ఆరీఫ్, సత్యనారాయణ, అబ్బాస్, ఆనంద్ పాటిల్, చంద్ర ప్రకాష్ తదితరులు ఉన్నారు.

బెంగాలీ సమాజ్ ఆధ్వర్యంలో...

రాంగోపాల్ పేట డివిజన్ లోని జనరల్ బజార్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం స్థానిక చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, బెంగాలీ సమాజ్ కమిటీ సభ్యులు పబ్బా ప్రకాష్, అబుల్, బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, కోటేశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## వోడితల ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో అన్నదాన కార్యక్రమం





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15**హుజురాబాద్ ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా జమ్మికుంట శివాలయంలో దేశిని కోటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు కు ఘనంగా గజమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వేద పండితులు దీవించడం జరిగింది. ప్రణవ్ బాబు ఇట్టి కార్యక్రమం గురించి మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని చెప్పారు.ఈ సందర్భంగా దేశిని కోటి, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములుగురి సదయ్య జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయినప్పటికీ వోడితల ప్రణవ్ బాబు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నారు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్నారు ఇందిరమ్మ ఇళ్లయితేనేమి సీఎం రిలీఫ్ ఫండ్ అయితే నేమి ఇంచార్జ్ మినిస్టర్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను నిరుపేద కుటుంబాలకు అందేలా కృషి చేస్తున్నారు ఇలాంటి మంచి మనసున్న వ్యక్తి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము. ఇట్టి కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మార్కెట్ డైరెక్టర్స్ దేవస్థానం డైరెక్టర్స్ మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ స్ యు ఐ నాయకులు వార్డు అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ హెచ్ 53 కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 15:**టీఆర్ఎస్ హెచ్ 58 యూనియన్ జిల్లా సర్కిల్ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రీజినల్ సెక్రటరీ ముస్కే నర్సయ్య జాతీయ పతాకంను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా జిల్లా యూనియన్ కార్యాలయంలో నూతనంగా జెండా ఆవిష్కరణ చేయడం సంతోషకరమని ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా ఉన్నతాధికారులకు, తోటి ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టి ఆర్ వి కే సి యూనియన్ ఎన్పీడీసీఎల్ కర్నాటి వరుణ్ రెడ్డి సిఎండి ఆశయాల మేరకు ప్రమాద రహిత ఎంపీడీసీఎల్ గా మార్చాలని యూనియన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా సూపరెండెంట్ ఇంజనీర్ జాడే ఉత్తం చేతుల మీదుగా విద్యుత్ ఉద్యోగులకు ఇండక్షన్ టెస్టర్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ప్రెసిడెంట్ కొదురుపాక శ్రీనివాస్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ ఆనంద్, కంపెనీ అసిస్టెంట్ సెక్రెటరీ సిహెచ్ లక్ష్మణ్, జిల్లా ట్రెజరర్ ఏ. సుధాకర్, అసిస్టెంట్ సెక్రెటరీ లచ్చయ్య, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జె. విజయ్, మంచిర్యాల డివిజన్ ప్రెసిడెంట్ దామోదర్ రాజు, డివిజన్ సెక్రెటరీ వినోద్, మంచిర్యాల డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పులేటి నరేష్, మంచిర్యాల డివిజన్ ట్రెజరర్ చిప్పరి కృష్ణ, సబ్ డివిజన్ లక్షెట్టిపేట వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ. శ్రీనివాస్, చెన్నూర్ సబ్ డివిజన్ ప్రెసిడెంట్ ఏం.డి ఉస్మాన్, బెల్లంపల్లి డివిజన్ ప్రెసిడెంట్ జాల తిరుపతి, సెక్రెటరీ పైడాకుల తిరుపతి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 15** 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం కార్యలయంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సంఘం ఉపాధ్యక్షులు దాసరి సుదర్శన్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ పతాకం ఎగురవేసి స్వాతంత్ర్య సమర వీరులకు నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి నాయిని శ్రీనివాస్, భూపెల్లి కనకయ్య, సీపెల్లీ రాయలింగు, వై.శ్రీనివాస్,అర్.లక్ష్మణ్, కల్వల శ్రీనివాస్, గంధం పున్నం, ఇ.శ్రీనివాస్, కె. సాయికీరణ్, ఇలందుల అశోక్, ముద్దమల్ల సతీష్, పులిపాక సతీష్ లు పాల్గొన్నారు.

## మందమర్రి ప్రెస్ క్లబ్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 15:**మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ పటేల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాటం త్యాగాల కృషి వల్లనే మనకు స్వాతంత్రం సిద్ధించిందని వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి వాసు, కుర్రె శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఉప్పులేటి నరేష్, పల్లె సమ్మయ్య సకినాల శంకర్, కోశాధికారి బూర్ల రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టులు బావండ్లపల్లి శ్రీనివాస్, ఎం.డి సలాముద్దీన్, జాడి ముకుందం, విత్తనాల శ్రీనివాస్, జక్కుల శ్రీనివాస్, జాడ క్రాంతి కుమార్, శ్రీ రామోజు సంతోష్ చారి, పిల్లి రవి, కొక్కుల సారంగపాణి, ఎం.డి హుస్సేన్, ఇప్ప వెంకటేష్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మున్సిపాలిటీలో స్వాతంత్ర్య దినోత్సవం -కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 15** మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పథకవిష్కరణ అనంతరం మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సబ్బులు మరియు నూనె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, "కార్మికుల శ్రేయస్సు కోసం మున్సిపాలిటీ కట్టుబడి ఉంది. వారి కష్టానికి గుర్తింపుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నపాటి సాహాయంగా సబ్బులు మరియు నూనె పంపిణీ చేపట్టాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిట్ ఇంజనీర్ ఎం. సుమతి, మేనేజర్ టి. రాజేశ్వరి, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.ఎ. సమీర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ తదితర మున్సిపాలిటీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. కార్మికులు ఈ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు.

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి నగదు పురస్కారం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శరత్ కుమార్, గత విద్యా సంవత్సరంలో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన కుమారి జోగం రేణు శ్రీ అనే విద్యార్థినిని నగదు పురస్కారంతో సత్కరించారు. జోగం రేణు శ్రీ ఇంటర్మీడియట్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను 980 మార్కులు అత్యధికంగా సాధించింది. తెలంగాణ ఈ ఏ పి ఏ సి ఈ టి లో మంచి ర్యాంకు సాధించి, సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతుంది. తెలంగాణ రాష్ట్ర బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రెటరీ ( అకాడమిక్స్) వసుంధర ప్రత్యేకంగా రూపాయలు 1116/- నగదు పురస్కారాన్ని అందించారు. వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అందరూ ప్రోత్సాహంగా 4000/- రూపాయలను అందించారు.

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా డి ఈ ఓ శ్రీనివాస్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, మహేందర్, రవీందర్, జై భరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి, మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లత, మంగ, జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య, రాజు, లక్ష్మీ తదితరులు అభినందించారు.

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజు జరిగిన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగినటువంటి 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శరత్ కుమార్ కు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే , వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా డిఇఓ శ్రీనివాస్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, మహేందర్, జై భరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి, మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లత, మంగ, జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య, రాజు, లక్ష్మి తదితరులు ప్రిన్సిపాల్ ను అభినందించారు.

## ఫామ్ హౌస్ లో యవ్వారం..

హైదరాబాద్, ఆగస్టు 15,హైదరాబాద్ నగర శివారులోని ఓ ఫామ్‌హౌస్.. ఆ ప్రాంగణంలో చాలా కార్లు ఆగి ఉన్నాయి.. వాళ్లు చూడటానికి ఇక్కడి వాళ్లు అస్సలే కాదు.. ఫుల్ సౌండ్.. డ్యాన్సులు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. కట్ చేస్తే.. పోలీసులు ఎంట్రీ ఇచ్చారు.. ఇంకేముంది.. వాళ్ల అసలు బండారం బయటపడింది.. ఫామ్‌హౌస్ లో గుట్టుచప్పుడు కాకుండా లిక్కర్, డ్రగ్స్ పార్టీ జరుపుకుంటూ 51 మంది ఆఫ్రికన్లు పట్టుబడటం సంచలనంగా మారింది. వీరిలో 37 మంది మహిళలు ఉన్నారు. వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారంలోని ౹ాఐఓ ఫామ్‌హౌస్‌లో ఆఫ్రికన్ దేశస్తులు పార్టీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్, లిక్కర్ పార్టీ జరుగుతోందని ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు నార్కోటిక్ బ్యూరో అధికారులతో కలిసి ఫామ్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. దీనిలో 51 మందికిపైగా ఆఫ్రికా దేశస్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ౹ాఊ, పోలీసులు ఫామ్‌హౌస్‌లో తనిఖీలు చేపట్టగా.. సంచలన విషయాలు వెలుగుచూశాయి.

# మణికొండలో బి.ఆర్.ఎస్ స్వాతంత్ర దినోత్సవం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 15 ఆగస్టు 2025**79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారతదేశ గౌరవ సూచకంగా మణికొండ భారత రాష్ట్ర సమితి స్థానిక సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు మొదటగా మునిసిపల్ కార్యలయములో, పంచవటి కాలనీలో, శివాజీ నగర్ కమ్యూనిటీ హాలులో, వివిధ ప్రాంతాల్లో పతాక ఆవిష్కరణ వేడుకలలో పాల్గొనడం తదనంతరం స్థానిక మర్రిచెట్టు కూడలిలో పార్టీ తరపున పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది.

# జవహర్ నగర్ లో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 15:**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్ కేఎస్ఆర్ కాలనీలో శుక్రవారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఫౌండర్ మహంకాళి భిక్షు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాట బలం , అమరవీరుల త్యాగ ఫలితం, బ్రిటిష్ వారిపై తిరుగులేని విజయం సాధించి స్వాతంత్ర్య దినోత్సవం సంకెళ్లను తెంచుకొని భారతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజును స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు, ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ అధ్యక్షులు కోయాడ వెంకటేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కల్లేపల్లి సదానంద్, బి ఆర్ పి ఎస్ నాయకులు గాదె రమేష్, కొమ్ము ఇలా కాంత్, కలకొల్ల రమేష్, ప్రభాకర్, గండి శ్రీను, యూత్ విభాగం గడిపే సునీల్, న్యాల పెల్లి నరేందర్, పాత్రికేయులు, కొన్నె వేణు,పందిరి శ్రీనివాస్, లక్ష్మణ్, రామ్ మదుగు రాజు, అంబాల విషు, మధు, తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా 79వ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు డా. కె. కేశవరావు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 15:**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో 79వ, స్వాతర్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు( పబ్లిక్ అఫైర్స్) డాక్టర్. కె. కేశవరావు పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ వేడుకలలో మల్కాజ్గగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు వారి జీవితాలను పణంగా పెట్టారని, వారి కుటుంబాలకు కృతజ్ఞతలతో జోహార్లు అర్పించారు. ఆ త్యాగఫలంతో స్వాతంత్ర్యం సిద్ధించుకున్నామన్నారు, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరును ఆయన వివరించారు.

తెలంగాణ రాష్ట్రం రాష్ట్రభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ - 2047 నిర్దేశించుకుని, లక్ష్యాన్ని సాధించే దిశలో కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రజా పాలన ను రూపకల్పన చేసిందని, తదనుగుణంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులై న ప్రతి ఒక్కరికి అందించి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పర్చుటకు నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా గృహజ్యోతి, రేషన్ కార్డుల పంపిణీ తో పాటు



లబ్దిదారులకు సన్న బియ్యం అందిస్తుందని, అలాగే విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలను అందిస్తుంది. అలాగే రాష్ట్రంలోని వసతి గృహాలలో అన్ని మౌళిక వసతుల కల్పనతో పాటు బుక్స్, యూనిఫామ్స్ సరఫరా చేస్తున్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను సందేశం ద్వారా వివరించారు.

ఈ వేడుకలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులు జానాభాయ్ ని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశరరావు, జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు శాలువ కప్పి పూల బోకేతో సత్కరించారు.

స్టాళ్లను సందర్శించిన కలెక్టర్:

అనంతరం వేడుకలలో వివిధ శాఖల స్టాళ్ళ లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (సెర్ప్), విద్యుత్ శాఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఇందిర మహిళా శక్తి వారిచే, గృహనిర్మాణ సంస్థ, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర సంస్థ వారిచే ఏర్పాటు చేసిన స్టాళ్ళను డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా , విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు.

విద్యాశాఖ ఆధ్వర్యంలో బిసి వెల్ఫేర్, కీసర, జెడ్పీహెచ్ఎస్ మేడిపల్లి, ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్, మేడిపల్లి, ఎస్సీ వెల్ఫేర్, ఉప్పల్, సిరినిటీ స్కూల్, కీసర వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఉత్తమ నృత్యప్రదర్శనలు ఇచ్చినందున వారికి ముఖ్య అతిధి చేతుల మీదుగా మెమెంటోలను అందించి, చిన్నారుల ను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని ఉద్యోగ ధర్మంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులకు ఉద్యోగులకు డిసిపి కోటిరెడ్డి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా విజయేందర్ రెడ్డి లతో కలసి జిల్లా కలెక్టర్ మన చౌదరి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గౌరిఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ పురుషోత్తం



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం) ఖమ్మం** టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని ప్రెస్ క్లబ్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామ్ నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురారి, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వర్లు, మైస పాపారావు, నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, చారి, సీనియర్ జర్నలిస్టు మురళి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను, విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, ఉపాధ్యక్షులు గండారపు రామారావు, ఉపేందర్ , సహాయ కార్యదర్శులు గోసుల నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాస్, భాస్కర్, సభ్యులు నాగేశ్వరరావు, సూర్య బ్యూరో సత్యనారాయణ, జర్నలిస్టులు రమేష్, ఆదినారాయణ పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు బహుమతులు.





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 15 ఆగస్టు 2025**వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పుప్పాలగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాయక్ పర్యవేక్షణలో మరియు నెక్నంపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనీష్ పర్యవేక్షణలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులను ప్రోత్సాహ పరచడానికి గాను వారికి వ్రాత పోటీ పరీక్షలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన అన్ని తరగతులకు చెందిన విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జండా పండుగ జరుపుకొని విజేతలకు వ్రాత పుస్తకాలు తది తర పాఠశాలలో అక్కరకు వచ్చే వస్తువులను బహుమతి రూపంలో ఇవ్వడం జరిగిందని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ చేశారు ఇట్టి శుభకర కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నిర్మల్ చాంద్ గోలేచా, దిలీప్ కక్కడ్, తబ్రేజ్ హుస్సేన్, మోహన్, నరోత్తం లతో పాటు మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ కౌన్సిలర్లు పద్మారావు, సంఘం కిరణ్, పురుషోత్తం స్థానిక నాయకులు కుంబగల్ల ధనరాజ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దు

**నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమాభివృద్ధి యూనియన్ బాధ్యత**

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

**ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**




**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం)** ఖమ్మం సమాజం పట్ల జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దని, దేశ స్వాతంత్ర్యం కోసం నాడు మహనీయుల పోరాటం, ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా, ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జై జవాన్, జై కిసాన్, 'బోలో స్వాతంత్ర్య భారత్ కి జే' నినాదాలతో జర్నలిస్టులు 'జన గణ మన' గీతం ఆలపించి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి, టిఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, ఆడెపు ఉపేందర్,






కలువకొలను హరీష్ రాజు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం, పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సరస్వతీభట్ల సీతారామయ్య, కాపాటి నరేందర్, కొనుగంటి గోవింద్, మందా మోహన్, వల్లూరి సంతోష్ కుమార్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయికుమార్, తళారి సాయికార్తిక్, దూసరి కళ్యాణ్, దండాల ప్రభాకర్ రెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, పులి శ్రీనివాసరావు, ధర్మసోత్ రామకృష్ణ, కూరపాటి నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, వల్లోజు రమేష్ కుమార్, శీలం వెంకటేశ్వరరెడ్డి, బొల్లెపోగు అప్పారావు, రేపాక యాదగిరి, అమరబోయిన ఉపేందర్, గుర్రం మనోజ్, ఎబి న్యూస్ శ్రీను, జెట్టి రోజా తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అందరి బాధ్యత**

**బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**





**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం)**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు మనకు కేవలం పండుగ రోజు మాత్రమే కాదు, దేశం కోసం త్యాగం చేసిన మహానుభావుల త్యాగాన్ని స్మరించుకునే పవిత్ర సందర్భం. 79 ఏళ్ల క్రితం మన దేశం ఆంగ్లేయ శాసనాల బంధనాల నుంచి విముక్తి పొందింది అన్నారు. ఆ స్వేచ్ఛను సాధించడానికి అనేకమంది వీరులు తమ ప్రాణాలను అర్పించారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ , వీర సవార్కర్ వంటి మహనీయులు మనకు స్వతంత్ర్యం అనే వరాన్ని అందించారన్నారు స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి పౌరుడి బాధ్యత. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ దేశ సమగ్రత, అభివృద్ధి, జాతీయ భద్రత కోసం కృషి చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సబ్కా సాథ్ %-% సబ్కా వికాస్ %-% సబ్కా విశ్వాస్ %-% సబ్కా ప్రయత్న్ అనే నినాదంతో దేశం ముందుకు సాగుతోందన్నారు.ఈ రోజు మనం దేశభక్తిని కేవలం మాటల్లోనే కాకుండా, మన పనుల ద్వారా కూడా చాటుకోవాలి. అవినీతి, మతభేదాలు, ప్రాంతీయ విభేదాలు దూరం చేసి, అందరం కలిసి దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట్యాల విద్యాసాగర్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, తొడుపునూరి రవీందర్, పమ్మీ అనిత తదితరులు పాల్గొన్నారు

## హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్టేషనరీ పంపిణీ.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మార్కండేయ ఫౌండేషన్ ( మూసాపేట,హైదరాబాద్) వారి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హనుమాజీపేట విద్యార్థిని, విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ సామాన్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్జి పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయ బృందం, కాంగ్రెస్ సోషల్ మీడియా చిలుక ప్రభాకర్, మార్కండేయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అక్కినపల్లి కిషోర్, శ్రీదేవి, ఉప్పుల భూపతి, రాణి, కోటి, జ్యోతి, అల్లాడి ప్రవీణ్ కుమార్ ( హైదరాబాద్) మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు మరియు కొండా కృష్ణవేణి గార్లు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై అంటూ సాగిన నినాదాలతో స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ ప్రాంగణం మారు మ్రోగింది.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు గారు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను పూలమాలలతో సత్కరించి గౌరవ వందనం చేసి వారిని స్మరించుకుంటూ తదనంతరం







జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ 1947 ఆగష్టు 15కు ముందు బ్రిటిష్ నిరంకుశ పాలనలో భారతావని పేదరికం, అవిద్యతో అభివృద్ధి లేకుండా అణిచివేయబడిరది. నాటి భారత స్వాతంత్ర్య సమరయోదుల అలుపెరగని పోరాటం వారి త్యాగాల వలన సిద్ధించిన స్వతంత్ర భారతదేశాన్ని ప్రపంచంలోనే ఉత్తమ దేశంగా ఎదగడానికి అందరం కృషి చేయాలంటూ 2025 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వం 2047 నాటికి భారత్ 100 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించే సమయానికి భారత్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చెందించాలనే లక్ష్యంతో పాలన జరగాలని సంకల్పించిన 'వికసిత్ భారత్ – 2047' థీమ్‌ను విద్యార్థులకు గుర్తు చేస్తూ త్యాగం, సమగ్రత, అహింస, అంకితభావం, గౌరవం వంటి అంశాలను విద్యార్థులు అలవర్చుకొని దేశాభివృద్ధికి పాటుపడాలంటూ వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి తోడ్పడేలా ఎదగాలంటూ స్టెమ్‌స్పార్క్ రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను ఫౌండేషన్ టెక్నికల్ విద్యతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ మీ తల్లిదండ్రుల కలలను మీ లక్ష్యాలను సాధించడానికి అద్భుతమైన ప్రణాళికలతో బోధన చేస్తూ మిమ్ములను ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తామని చెబుతూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు పాఠశాల డైరక్టర్ శ్రీమతి కొండా కృష్ణవేణి గారు మాట్లాడుతూ, స్వతంత్ర భారతంలో ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, మేధావులుగా రెజోనెన్స్ స్కూల్, శ్రీనగర్ తీర్చిదిద్దుతున్నందుకు గర్వంగా ఉందని తెలియజేస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధారణలో విచ్చేసి నాటి ఉద్యమ స్ఫూర్తిని రగిలించి ఎంతో బావోద్వేగాన్ని కలిగించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రాంగాణం విద్యార్థుల హర్షధ్వానాలతో మారు మ్రోగింది. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించి వారిని మరింత ప్రోత్సహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసారు



## ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 15: సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడమే కాదు... సమాజ సేవలో కూడా అందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మాట్లాడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల నాయుడు, రవికాంత్ రెడ్డి సూచించారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేలా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, వనజ, సంయుక్త కార్యదర్శులు రమేష్ వైట్ల, హరిప్రసాద్, ట్రెజరర్ రాజేష్, ఈసీ సభ్యులు రమాదేవి, వసంత్, శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కార్పొరేటర్




**సనత్ నగర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )ఆగస్టు 15** సనత్ నగర్ డివిజన్ బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించిన 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి పాల్గొన్నారు ఆమె రెపరెపలాడే మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం వందల మంది స్కూల్ విద్యార్థులకు స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు అందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్జా ఖలీల్ బేగ్, సాంసన్, మిర్జా జమీర్ బెగ్ ,పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు

## కామేపల్లి మండలం లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జెండా ఎగురవేస్తున్న మేకల మల్లిబాబు యాదవ్




**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కామేపల్లి మండలం లో ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన వేడుకల లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ

ఎందరో మహానుభావులు తమ ధన, మాన ప్రాణాలను లెక్క చేయకుండా స్వాతంత్ర్య పోరాటం లో అమరవీరుల య్యారని, వారందరి త్యాగ ఫలితం గా ఈ రోజు స్వేచ్ఛ అనుభవిస్తున్నామని తెలిపారు. 200సంవత్సరాలు మన దేశం ను పరిపాలించిన బ్రిటిష్ వారు మన దేశ సంపద ను దోచుకొని, లూటీ చేసి ఏమీ లేకుండా చేసినప్పటికీ, మన దేశాన్ని ముక్కలు చేసినప్పటికీ కేవలం కొద్ది కాలంలోనే మన దేశ నాయకులు, మేధావులు ఈరోజు దేశాన్ని అభివృద్ధి పరచుకోవడంలో ఎంతో గొప్ప ముందడుగు వేశారు. పరిపాలించిన దేశాన్ని అభివృద్ధిలో అధిగమించడం జరిగింది. కానీ దురదృష్టం ఏమంటే మన దేశంలో ఇంకా దారిద్రం పేదరికం నిర్మూలన కాలేదు. మహాత్మా గాంధీభగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు లాంటివారు కోరుకున్నట్టు సమ సమాజ స్థాపన జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ పాటిబండ్ల ప్రసాద్ మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు చల్ల మల్లయ్య, రాయల నాగ శంకర్ పందుల రామ్మూర్తి మోదుగు ఆనందరావు పాటిబండ్ల రమేష్, గుండ్ల ఏసోబు, ఆర్.ఎం.పి సాంబశివరావు, శీలం పుల్లయ్య, నాగండ్ల జగ్గయ్య, గుగులోత్ రవి, పలిమల రాజేష్,గుండ్ల కృష్ణ బత్తుల వీరభద్రం, నీరుడు ఏడుకొండలు, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) హుజూరాబాద్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కార్యాలయం నందు 79 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సౌదమల్ల యోహాన్, ఏబూసి సంపత్, లు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ పౌరులందరూ ఏకమై, ఎందరో ప్రాణాలు త్యాగం చేయడం వల్లనే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే మన భారతదేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు భానుచందర్, ఎండి ఖాజాఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి. దయ్యాల సుధాకర్, వల్పిరెడ్డి శ్రీనివాస్, తోడేటి.ఎల్ల స్వామి, కొలుగురి నరేష్, కొండ విజయకుమార్, అంబాల రాజు, అంబాల శ్రీరామ్, రచ్చ రవి కృష్ణ, నాగపురి రాజు, పెద్ది సంతోష్, శ్రీకాంత్, నవీన్, ప్రముఖ వ్యాపారవేత్త అయితే మోహన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అందుకు నిరంతర కృషి జరుగుతోంది**

**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి**

**క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం**

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండబాల, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమారి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, కాంగ్రెస్ నేతలు మానుకొండ, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు**





**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజాబలం)** ఖమ్మం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 2లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాల సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, విద్యార్థి, యువజనుల వికాసానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

కేంద్ర ప్రభుత్వం తీరు మారాలి

రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటూ.. పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ.. అటు నుంచి సహకారం కరువైందని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీరు మారాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ నేతలు కొత్తా సీతారాములు, బెల్లం శ్రీనివాస్, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్, మిక్కిలినేని నరేందర్, ప్రతిభా రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పలుచోట్ల వేడుకలకు హాజరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో, నూతన బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు

### చిక్కడపల్లిలో బంగారం దోపిడి

హైదరాబాద్, ఆగస్టు 15, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొంత కాలంగా వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో దోపిడీ దొంగలు స్వైరవిహారం చేస్తున్నారు. వరుస చోరీలతో నగర వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఇటీవల జరిగిన చందానగర్ ఖజానా జ్యువెలరీ దుకాణంలో భారీ చోరీ జరిగిన సంగతి తెలిసిందే. దీనిని మరువక ముందే.. కొన్ని రోజుల క్రితం కేపీహెచ్‌బీ కాలనీలోని 7వ ఫేజ్‌లో ఎంఐజీ 14లో నివాసముంటున్న రిటైర్డ్ తహసీల్దార్ ఇంట్లో భారీ చోరీ జరిగింది. తహసీల్దార్ ఇంట్లో దొంగ ముఠా ప్రవేశించి భారీగా బంగారు ఆభరణాలను అపహరించారు. తాజాగా శుక్రవారం (ఆగస్ట్ 15) తెల్లవారుజామున నగరంలో మరో దొంగతనం జరిగింది. హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోని ఓ ఇంట్లో భారీగా బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి.

## ఘనంగా జనహృదయ నేత ప్రణవ్ జన్మదిన వేడుకలు

**- నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్నంటిన సంబరాలు.**

**- పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసిన ప్రణవ్.**

**- సోషల్ మీడియా వేదికగా పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు.**

**- మండల,పట్టణ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు.**

**- నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు.**




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఆగస్టు 15** ప్రజా సంక్షేమం కాంక్షించి రాజకీయాల్లోకి వచ్చిన అతి తక్కువ సమయంలో,ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కేపబులిటి ఉన్న లీడర్ గా ఎదిగిన నాయకుల్లో ప్రణవ్ ఒకరు.శుక్రవారం ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో అర్ధరాత్రి నుండే పుట్టిన రోజు వేడుకలు అభిమానులు,కార్యకర్తల కోలాహలాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య కోసం కృషి చేసిన వారిని స్మరించుకోవాలని,వారి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు.దేశ స్వాతంత్ర్యం రోజు తన పుట్టిన రోజు కావడం సంతోషంగా ఉందని,కార్యకర్తలు అభిమానులు తనపై చూపిస్తున్న ప్రేమ వెలకట్టలేదని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు.

రక్తదాన శిబిరాలు ఏర్పాటు.

జన్మదిన సందర్భంగా హుజూరాబాద్,జమ్మికుంట పట్టణాల్లో మండల,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు.

దేవాలయాల్లో ప్రత్యేక పూజలు..

హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్.ఆయన జన్మదిన సందర్భంగా తన స్వగ్రామం సింగపూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హుజూరాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవస్థానంలో,అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయంలో,జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉచిత అన్నదాన కార్యక్రమాలు

ప్రణవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు అభిమానులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.నియోజకవర్గవ్యాప్తంగా పలు కూడలిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

## స్వతంత్ర దినోత్సవ పతాకావిష్కరణ



**ప్రజాబలం ప్రతినిధి** రామంతపూర్, వాసవి నగర్ స్ట్రీట్ నంబర్ 1లో, ఉప్పల్ నియోజకవర్గం, హబ్సిగూడ డివిజన్‌కు చెందిన కరిపే అనిల్ కుమార్ వంజరి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాలనీ పెద్దలు, విద్యార్థులు హాజరయ్యారు. కరిపే అనిల్ కుమార్ వంజరి జాతీయ జెండాను ఎగురవేసి, స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గేయాలను ఆలపించి ఉత్సవాన్ని మరింత ఆనందంగా మార్చారు. ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన కాళివాసులో మరియు శ్రీనివాస చారి, క్రాంతి, సంతోష్ కుమార్, శ్రీనివాస్ గుప్తా, కరిపే జనార్ధన్ వంజరి, సిద్ధన్న, మురళి, శ్రీహరి, కృష్ణ గౌడ్, శివ కుమార్, పరమేష్ వంజరి పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com